

ఏలూరు గీతాభవన్‌లో సోమవారం వాసవీ వనితాక్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో రాధాకృష్ణుల వేషధారణలో చిన్నారులు.

ఈనాడు
పశ్చిమ గోదావరి

మంగళవారం 15 ఆగస్టు 2017 | 16 పేజీలు

విస్తరణలో ముందడుగు

- ఉద్యాన విశ్వవిద్యాలయం ప్రణాళిక
- రెండు కేవీకేలు, రెండు పరిశోధనా స్థానాలు, ఒక కళాశాల నూతనంగా ఏర్పాటు

తాడేపల్లిగూడెం

రాష్ట్రానికే తలమానికమైన తాడేపల్లిగూడెం ఉద్యానవిశ్వవిద్యాలయం విస్తరణ దిశగా అడుగులేస్తోంది. ఇప్పటికే 3 కళాశాలలు, 17 పరిశోధనాస్థానాలు, 2 కేవీకేలు ఉన్నాయి. ఈ ఏడాది నూతనంగా ఒక కళాశాల, 2 పరిశోధనా స్థానాలు, మరో రెండు కృషివిజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి.



తాడేపల్లిగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం

తాడేపల్లిగూడెం సమీపంలో వెంకట్రామన్నగూడెంలో ఈ ఉద్యాన విశ్వవిద్యాలయాన్ని 2007లో స్థాపించారు. దీనికోసం 297 ఎకరాల అటవీశాఖ భూమిని కేటాయించారు. ఉద్యానపంటలకు అనువైన మెట్ట ప్రాంత భూమిని ఎంపికచేశారు. దాంతో పదేళ్లుగా అనేక పరిశోధనలు చేశారు. కేవీకేలు ఏర్పాటు చేసి నూతన సాంకేతికతపై రైతులకు అవగాహన కల్పించారు. పూలలో కొత్తరకాలను పెంచి రైతులకు పరిచయం చేయడం, అవగాహన సదస్సులు నిర్వహించడం, పెరటి తోటల పెంపకం, మహిళా రైతులకు లాభదాయక పంటలపై అవగాహన పెంచడం, రొట్టెలు.. జామ్‌లు.. బిస్కెట్ల తయారీపై శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. అనేక కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు. కొబ్బరి, అరటి, సపోటా, నిమ్మ వంటి వాటిలో కొత్తరకాలను రైతులకు పరిచయం వంటి ఎన్నో కార్యక్రమాలను చేస్తూ వస్తున్నారు.

కొత్తగా కళాశాల.. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో 3 ఉద్యాన కళాశాలలు ఉన్నాయి. ప్రస్తుతం కడప జిల్లా అనంతరాజుపేట, విజయనగరం జిల్లా పార్వతీపురం, పశ్చిమగోదావరి జిల్లా (మిగతా 7లో)

స్వాతంత్ర్య స్ఫూర్తి...




ప్రగతికి దీప్తి

- అభివృద్ధికి అపార అవకాశాలు
- కలిసికట్టుగా కదిలితే సాకారం

ఈనాడు, ఏలూరు

స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు పూర్తయ్యాయి. 71వ వత్సరంలోకి ప్రవేశిస్తున్నాం. ఈ ఏడు దశాబ్దాల సుదీర్ఘ ప్రస్థానంలో జిల్లాపరంగా ఎన్నో అభివృద్ధి వీచికలు. మరెంతో ప్రగతి సాధన. ఇప్పటి వరకూ జరిగిందంతా ఒకెత్తయితే రానున్న కాలంలో సాకారం కానున్న అభివృద్ధి మరెంతో. .. రాష్ట్రం విడివడిన అనంతరం ఏర్పడిన రాజధాని అమరావతి ప్రాంతానికి అత్యంత చేరువలో జిల్లా ఉండటం ప్రగతి పరుగులు తీసేందుకు దోహదపడుతోంది. చురుకుగా సాగుతున్న పోలవరం కొత్త లక్ష్యాలకు ఊపిరిపోస్తోంది. పారిశ్రామిక రంగం, పర్యాటక రంగం, ఆక్వారంగం, వ్యవసాయ రంగం, ప్రభుత్వ పరంగా సాకారమయ్యే పలు పనులు అభివృద్ధి పథానికి తోడ్పాటునందించనున్నాయి. ఇటు నేతలు, అటు అధికారులు స్వాతంత్ర్య స్ఫూర్తితో ప్రగతిసాధనే లక్ష్యంగా కలిసి కదిలితే రానున్న రెండేళ్లలో పశ్చిమ సిగలో సరికొత్త అందాలు సాకారం దాలుస్తాయి.



ప్రాజెక్టులు పట్టాలెక్కాలి...

ప్రాజెక్టుల నిర్మాణానికి పశ్చిమలోనే నాంది వేయాలనే స్థాయికి జిల్లా కీర్తిపతాక వెళ్లింది. పట్టిసీమతో పడిన తొలి అడుగు, చింతలపూడి, పోలవరం, తాడిపూడిలకు విస్తరించి అభివృద్ధి అడుగులు వడివడిగా పడాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. కేవలం సంవత్సరకాలంలో పట్టిసీమను పూర్తిచేసిన ఘనత దక్కించుకున్న ప్రభుత్వం అదేస్థాయిలో పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తిచేయాలని సంకల్పించింది. దీనికి తగ్గట్లుగానే ఇక్కడ పనులు కూడా సాగుతున్నాయి. ప్రస్తుతం గేట్లు నిర్మాణం పూర్తికాగా స్పిల్‌వే, ఎర్తకం ర్యాక్‌ఫిల్ డ్యాం, స్పిల్‌చానెల్, కాపర్ డ్యాం పనులు కూడా పరుగు పెడితే 2018నాటికి తొలి అడుగు, 2019 నాటికి మలి అడుగు పడుతుందనడంలో సందేహం లేదు. కాకపోతే దీనికి కావాల్సిన చిత్తశుద్ధి, కార్యదక్షత ఒక్క ప్రాజెక్టు నిర్మాణ అధికారులకేకాకుండా, ప్రాజెక్టులో భూములు, ప్యాకేజీలు చూసే అధికారులు, ప్రాజెక్టు కోసం భూములు, ఇళ్లు ఇచ్చే అందరూ చూపితేనే ఈ బహుళార్థక సాధక ప్రాజెక్టు బహుమానాన్ని భావితరాలకు అందించడం (మిగతా 7లో)

ప్రైవేటుకు ముకుతాడు

- ఆక్వా పరిశోధన కేంద్రాలకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- తనిఖీల్లో బయటపడిన లోపాలు, సౌకర్యాలు లేమి
- 18 కేంద్రాలకు మత్స్యశాఖ అధికారులు తాఖీదులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

నిబంధనలకు విరుద్ధంగా జిల్లాలో నిర్వహిస్తున్న ప్రైవేటు ఆక్వా పరిశోధన కేంద్రాలపై మత్స్య శాఖ కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవల జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆక్వా పరిశోధన కేంద్రాల్లో అధికారులు విస్తృత తనిఖీలు చేశారు. వాటిలో కొన్నిచోట్ల కనీస నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో వాటికి నోటీసులు జారీ చేశారు. తక్షణం నిబంధనలకు అనుగుణంగా సకల సౌకర్యాలు ఏర్పాటు చేయాలంటూ ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు జీవో 49 ప్రకారం... ఉన్న అన్ని ఆక్వా పరిశోధన కేంద్రాలవారు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనే నిబంధనలను అమల్లోకి తెచ్చారు. ఇక నుంచి అన్ని ఆక్వా పరిశోధనాలయాలపై మత్స్య - ఎంపెడా పర్యవేక్షణ ఉంటుందని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా కేంద్రాలను నిర్వహిస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. డాలర్ల పంట ఆక్వా సాగుకు పరిశోధనలు ఎంతో కీలకం. చెరువు తవ్వడానికి ముందు మట్టి స్వభావాన్ని పరీక్షించాలి. అది ఆక్వా సాగుకు పనికి వస్తుందో లేదో ప్రాథమికంగా నిర్ధారించుకోవాలి. తర్వాత ఆ ప్రాంతంలో ఉన్న నీటిలో నాణ్యత (మిగతా 7లో)



ఆక్వా పరిశోధనాలయంలో పరీక్షలు చేస్తున్న మత్స్యశాఖ సిబ్బంది

పరీక్షలు	ప్రైవేట్ ల్యాబ్ పరీక్ష ఫీజు	ప్రభుత్వం
నీటి నాణ్యత	200	100
మట్టి నమూనా	200	100
మేత నాణ్యత	600	150
వ్యాధి నిర్ధారణ	600	150

'డ్వామా' సిబ్బందికి ప్రోత్సాహకాల సొమ్ము విడుదల

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో జిల్లాలో ఉత్తమ పనితీరు కనబరిచిన 'డ్వామా' సిబ్బందికి ప్రోత్సాహకాల సొమ్మును ప్రభుత్వం విడుదల చేసింది. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద వెయ్యి కుటుంబాలకు వంద రోజుల పనిదినాలను కల్పించినందుకు గాను రూ.31,17,300 లను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా నీటియాజమాన్య సంస్థ ప్రాజెక్టు సంచాలకుడు ఎం.వెంకటరమణ వెల్లడించారు. కుటుంబానికి రూ.100 చొప్పున సంబంధిత సిబ్బందికి ప్రోత్సాహకంగా అందజేయనున్నారు. ఈ మొత్తంలో క్షేత్ర సహాయకులకు రూ.30, మేట్లకు రూ.10, టీఏలకు రూ.15, ఈసీలకు రూ.10, ఏపీవోలకు రూ.10, సీవోలకు రూ.10, ఎంపీడీవోలకు రూ.15 చొప్పున అందజేస్తారు.

ప్రజలకు భారం కాకుండా చూడాలి

మార్కెట్‌కూడలి (తాడేపల్లిగూడెం నందిబొమ్మకూడలి), న్యూస్‌టుడే: ఉల్లి ధరలు ప్రజలకు భారం కాకుండా వ్యాపారులు సహకరించాలని సంయుక్త కలెక్టర్ టి.కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని ఉల్లి మార్కెట్‌లో ఆయన సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ ఉన్న వ్యాపారులు, రైతులతో సమీక్షించి ఉల్లి ధర పెరుగుదలకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఉల్లి ధరలు పెరిగాయని వార్తలు వస్తున్న నేపథ్యంలో మార్కెట్‌లో పరిస్థితి ఎలా ఉందో తెలుసుకునేందుకు తనిఖీ చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీనిపై సమావేశం ఏర్పాటు చేసి రైతులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించామన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కొత్త ఉల్లి ధర రూ.24 నుంచి 26 వరకు ఉందని పేర్కొన్నారు. అవసరమైతే వ్యాపారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ధరలను అదుపు చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ పాశం నాగమణి, ఉల్లి వ్యాపారి నంద్యాల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఉల్లిపాయలను పరిశీలిస్తున్న సంయుక్త కలెక్టర్ కోటేశ్వరరావు

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర – చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా.10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా.8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా.8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, సా.4:00, రా.09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, మ.2:00, రా.7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00, మ.2:30, రా.9:30)
★ విహారి (మ.12:00, సా.6:30, రా.10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాన్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్.యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

SVBC TTD

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

భక్తి TV

ఉదయం: 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

జీ తెలుగు

ఉదయం: 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

మా

ఉదయం: 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI

ఉదయం: 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

HBO

ఉదయం: 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూల్డ్.

బొప్పాయి సాగులో మెలకువలు

తక్కువ ఖర్చుతో రెండేళ్ల పాటు దిగుబడి నిచ్చే ఈ పండ్ల తోటల సాగుకు ప్రస్తుతం అనుకూల సమయమని టి.నరసాపురం ఉద్యాన అధికారిణి ఎం.రత్నమాల వివరించారు.

★ ముందుగా బొప్పాయి గింజలను ఎంపిక చేసుకుని పాలిథిన్ సంచులలో పెంచుకోవాలి. చౌడు, రాతి, నీటి నిల్వలు ఉన్న భూములు సాగుకు పనికిరావు. ఇతర నేలల్లో ఎకరాకు వెయ్యి మొక్కలను రెండు మీటర్ల ఎడంతో నాటుకోవాలి. నాటడానికి 15 రోజుల ముందు 40 సెం.మీ. లోతు, వెడల్పు, పొడవు గల గుంతలను తీసుకోవాలి. తీసిన మట్టికి 20 కిలోల పశువుల ఎరువు, కిలో వేపపిండి, 20 గ్రాముల అజోస్పిరిల్లమ్, 20 గ్రాముల ఫాస్ఫోబ్యాక్టీరియాలను వేసి కలిపి గుంత నింపాలి. 40 నుంచి 60 రోజుల వయసున్న 15 సెం.మీ. పొడవున్న మొక్కలను సాయంత్రం పూట నాటుకోవాలి.



మేలైన రకాలు

పూసా జెయింట్: ఈ రకానికి చెందిన పండు ఆకర్షణీయంగా ఉండి, పెద్ద సైజులో దృఢంగా ఉంటుంది. గాలివానలకు తట్టుకుంటాయి. కూరలకు ఉపయోగపడతాయి.

రెడ్‌లేడీ: ఇది తైవాన్ రకం. పండ్లు ఆకర్షణీయంగా, పెద్దవిగా ఉండి నారింజ రంగు గుజ్జు కలిగి తియ్యగా ఉండటంతో పాటు నిల్వ ఉంటాయి. దూర ప్రాంత రవాణాకు అనుకూలం. తెగుళ్లను తట్టుకోలేదు.

సన్‌రైజ్ సోలో: నారింజ రంగు గుజ్జు కలిగి దిగుబడి బాగుంటుంది.

నీటి యాజమాన్యం: మొక్క దగ్గర నీరు నిల్వకుండా చూడాలి. బిందు సేద్యం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు. చిన్న మొక్కలకు రోజుకు రెండు లీటర్లు, పెద్ద మొక్కలకు కాలానుగుణంగా రోజుకు 20 నుంచి 25 లీటర్ల నీటిని అందించాలి.

ఆకుముడత తెగులు: ఇది వైరస్ వలన వస్తుంది. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు ముడుచుకుని, కాయలు సహజ ఆకారం కోల్పోయి వంకరగా కాస్తాయి. కాయలు పక్వానికి రావు. దీని నివారణకు లీటరు నీటికి ఎసిఫేట్ 1.5 గ్రాములు కలిపి పిచికారి చేయాలి.

పాల సేకరణ: ఔషధాలకు ఉపయోగించే బొప్పాయి పాలను తీసేందుకు 70 నుంచి 90 రోజుల వయసు గల కాయకు పొడవునా నాలుగు వైపులా మూడు మి.మీ. లోతు ఉండేలా పదునైన వెదురు పుల్లతో గాటు పెట్టాలి. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల లోపు అలా చేయాలి. పాలను కొబ్బరి చిప్పలో లేదా అల్యూమినియం పాత్రలో సేకరించాలి. జులై, ఆగస్టు నెలలో పాల ఉత్పత్తి అధికంగా ఉంటుంది.

– న్యూస్‌టుడే, టి.నరసాపురం.

పుదీన సాగుకు సూచనలు

పుదీనా తైలం ఉత్పత్తిలో మన దేశం అగ్రస్థానంలో ఉంది. పుదీనాలో నాలుగు రకాలు ఉన్నాయి. అవి జపనీస్ పుదీనా, స్పియర్ పుదీనా, పిప్పర్‌మెంట్ పుదీనా, బర్గామెట్ పుదీనా. మన దేశంలో జపాన్ పుదీనాకు మంచి గిరాకి ఉంది. దీని తైలాన్ని సుగంధ పరిమళాలు, పాన్ మసాలా, దగ్గు, జలుబు, నొప్పులను తగ్గించే ఔషధాల తయారిలో వినియోగిస్తారని, ఈ పంట సాగు వివరాలను వ్యవసాయ సహాయ సంచాలకులు రాజశేఖర్ తెలిపారు.

★ పుదీనా ఉష్ణ వాతావరణంలో బాగ పెరుగుతుంది. చలి, మంచు ప్రాంతాలు అనుకూలించవు. ఎర్రనేలలు, నల్ల నేలలు అనుకూలం. ఉదజని సూచిక 6.0 నుంచి 7.5 ఉన్న భూములు అనుకూలం.

★ దీనిని వేర్ల ద్వారా, కాండపు ముక్కల ద్వారా వ్యాప్తి చేస్తారు. ఎకరానికి 3-4 క్వింటాళ్ల తీగ ముక్కలు అవసరం. తీగ ముక్కలను 45 సెం.మీ. దూరంలో, వరుసలలో నాటుకొని మట్టితో కప్పాలి. ఇవి చిగుర్లు తొడిగి తీగలు సాగుతాయి.

రకాలు: శివాలిక్, హిమాలయ, కోసిమైయసక్షమ్ అనే రకాలు జపాన్ పుదీనాలో ముఖ్యమైనవి..

ఎరువులు: అఖరి దుక్కిలో 5 టన్నుల పశువుల ఎరువు, 50 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 15 కిలోల పొటాష్ వేసుకోవాలి. నత్రజనిని 3 దఫాలుగా అనగా అఖరి దుక్కిలో సగం, 40 రోజులు, 80 రోజులకు మిగతా నత్రజని ఎరువు వేసుకోవాలి.

★ ప్రతి 7-10 రోజులకు తప్పనిసరిగా నీరు పెట్టాలి. పంటకాలంలో కనీసం 15 తడులు ఇవ్వాలి.


★ నాటిన తర్వాత 120 రోజులకు మొదటిసారిగా, తదుపరి 60-70 రోజులకు కోతలు తీసుకొని నూనెబట్టి ద్వారా తైలాన్ని తీయాలి. కోత తరువాత 4-5 గంటలు నీడలో ఆరబెడితే నాణ్యత బాగుంటుంది. రెండు లేదా మూడు కోతల తర్వాత పైరును తీసేసి మళ్లీ నాటుకోవాలి.

★ ఎకరాకు దిగుబడి 15-20 టన్నులు, తద్వారా 70-75 కిలోల తైలం లభిస్తుంది. ఎకరాకు ఖర్చు రూ.8 వేల నుంచి రూ.10 వేలు (మొదటి సంవత్సరం) నికరాదాయం రూ.15 వేల వరకు ఉంటుంది.

–న్యూస్‌టుడే, హేలహర్వి

మహాత్ములు నడయాడిన ఏలూరు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సంగ్రామంలో ఏలూరు వాసులు ముఖ్య భూమిక పోషించారు. మహాత్మా గాంధీ మూడుసార్లు ఏలూరులో పర్యటించగా ఆయన ప్రసంగాలకు ఆకర్షితులై పలువురు శాంతిమార్గంలో స్వాతంత్ర్య పోరాటాన్ని సాగించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ కూడా ఏలూరులో పర్యటించి స్థానికుల్లో స్ఫూర్తి నింపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో మహాత్మాగాంధీ మూడుసార్లు ఏలూరు వచ్చారు. తొలిసారి 1921 ఏప్రిల్ 3న సాయంత్రం సతీసమేతంగా రాజమహేంద్రవరం నుంచి ఏలూరు వచ్చారు. మోతే గంగరాజు, సోమంచి సీతారామయ్య, వట్లూరి రామారావు, ఎర్రమిల్లి మంగయ్య, వారణాసి రామమూర్తి, బడేటి వెంకట్రామయ్యనాయుడు తదితరులు వీరికి ఘన స్వాగతం పలికారు. బాపూజీ ఏలూరు వస్తారని తెలియడంతో అప్పట్లో నగర వీధులను మామిడి తోరణాలు, కొబ్బరి ఆకుల పందిళ్లతో, అరటి చెట్లతో అలంకరించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి 50వేలకు పైగా ప్రజలు ఏలూరుకు చేరారు. భాజాభజంత్రీలతో జోడుగుర్రాల బగ్గీపై బాపూజీ దంపతులను పురవీధుల్లో ఊరేగించారు. టౌన్‌హాలు వద్ద పదివేల మంది మహిళలు హాజరైన సభలో బాపూజీ ప్రసంగించారు. తిలక్ స్వరాజ్యనిధికి ప్రజలు విరాళాలు సమర్పించారు. తరువాత ఖద్దరు యాత్రలో భాగంగా 1929లో ఏప్రిల్‌లో జిల్లాలో పర్యటించారు. అప్పట్లో జిల్లా బోర్డు అధ్యక్షుడు పెన్మత్స పెద్దిరాజు తన బృందంతో కలసి బాపూజీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో ఏలూరులో గాంధీజీ బస చేశారు. బాపూజీ ఉపన్యాసాలను కొండ వెంకటప్పయ్య తెలుగులోకి అనువదించి చెప్పేవారు. ఈ సందర్భంగా బాపూజీ ఇక్కడి మైదానంలో మొక్కలు నాటడంతో పాటు బహిరంగ సభలో ప్రసంగించారు. ఏలూరు టౌన్‌హాలులో లోకమాన్యబాల గంగాధర్ తిలక్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఆర్‌ఆర్‌పేటలోని ఏలూరు ప్రార్థనా సమాజం భవనానికి శంకుస్థాపన చేశారు.



ఏలూరులో గాంధీజీ నాటిన మొక్క నేడు ఇలా..



ఏలూరులో గాంధీ విద్యాలయం

నేతాజీ పర్యటన: 1940లో 58 జతల ఎడ్ల బళ్లు ముందు నడుస్తుండగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఏలూరులో పర్యటించారు. ఏఎస్ఆర్ స్టేడియం(పెద్ద మైదానం)లో నిర్వహించిన సభలో ఆయన ప్రసంగించారు. నేతాజీ అప్పుడు బస చేసిన గృహం పవరుపేటలో ఇప్పటికీ ఉంది.

మా స్వాతంత్ర్యం 17 సెప్టెంబరు 1948

విలీన మండలాల్లో తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యం

కుక్కునూరు, న్యూస్‌టుడే : 1947 ఆగస్టు 15 స్వాతంత్ర్యం దినం. బ్రిటీషు సామ్రాజ్యాన్ని పారదోలిన మహోన్నత దినం. విలీన మండలాలు కుక్కునూరు, వేలేరుపాడుకు మాత్రం ఆగస్టు 15న స్వాతంత్ర్యం రాలేదు. నిజాం రాజు నుంచి ఈ ప్రాంతం విముక్తి పొందింది 17 సెప్టెంబరు 1948. అందుకే మాకు స్వాతంత్ర్యం 1948 లో వచ్చిందని చెబుతుంటారు ఈ ప్రాంత ప్రజలు. అదెలా అంటే దేశమంతటా బ్రిటీషు పాలన ఉండగా - మరట్వాడా సామ్రాజ్యంలో (హైద్రాబాద్ సంస్థానం) మాత్రం నిజాం ప్రభువు పాలన కొనసాగేది. ఆంగ్లేయులకు కప్పం కడుతూ ఆ ప్రభువు తన సంస్థానాన్ని తెల్లదొరల చేతిలోకి వెళ్లకుండా చూసుకున్నాడు. అందుకే దేశమంతటా స్వాతంత్ర్య పోరాటం జరిగితే, మరట్వాడా సామ్రాజ్యం (తెలంగాణ పూర్తిగా, మహారాష్ట్ర, కర్ణాటకలోని కొంత భాగం)లో మాత్రం సాయుధ తెలంగాణ పోరాటం జరిగేది. నిరంకుశ నిజాం పాలన నుంచి విముక్తి కోసం ఎందరో మహనీయులు అశువులు బాశారు. అయినా నిజాం ప్రభువు తన సైన్యం (రజాకార్లు)తో హింసాత్మక చర్యలకు పాల్పడేవారు. రజాకార్ల ఆగడాలకు తట్టుకోలేక మహిళలు, వృద్ధులు, పిల్లలు గ్రామాలను వదిలి అడవులలో తలదాచుకునేవారు. అంతటి హింసాత్మక పాలన నుంచి విముక్తి కోసం గ్రామగ్రామాన ఉద్యమం మొదలైంది. యువకులు తిరుగుబాటు చేశారు. అయినా నిజాం ప్రభువు తన నిరంకుశ పాలనను కొనసాగించారు. ఈ నేపథ్యంలో 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటి వరకూ నిజాం ప్రభువుకు అండదండగా ఉన్న ఆంగ్లేయులు దేశాన్ని వదిలి వెళ్లిపోవాల్సి రావటంతో నిజాం ప్రభువు వెన్నుముక విరిగినట్లయింది. దేశంతో పాటు హైద్రాబాద్ సంస్థానం కూడా భారతావనిలో విలీనం చేయమని భారత ప్రభుత్వం చేసిన వినతిని నిజాం రాజు ధిక్కరించాడు. దీంతో 1948లో అప్పటి కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయి పటేల్ పోలీసు చర్యకు ఆదేశించారు. దీంతో భారత పోలీసులు హైద్రాబాద్ సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్నారు. 1948 సెప్టెంబరు 17న తన సంస్థానాన్ని భారత ప్రభుత్వంలో విలీనం చేస్తూ అప్పటి నిజాం ప్రభువు మీర్ ఉస్మాన్‌అలీ ఖాన్ సర్దార్ వల్లభాయిపటేల్‌కు లేఖ ఇచ్చారు. దీంతో నిజాం సంస్థానం నుంచి విముక్తి పొందిన హైద్రాబాద్ సంస్థానం అఖండ భారతావనిలో ఓ భాగమైంది. అందుకే విలీన మండలాలకు స్వాతంత్ర్యం 1948 సెప్టెంబరు 17న వచ్చిందంటారు.



సైనికచర్యతో నిజాం సంస్థానాన్ని భారత ప్రభుత్వానికి అప్పగిస్తూ అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు శిరస్సు వంచి నమస్కరిస్తున్న నిజాం నవాబు మీర్‌ఉస్మాన్‌అలీ ఖాన్



సాయుధ పోరాటంలో విప్లవవీరులు

ఎందరో సాయుధ పోరాట వీరులు

నిజాం ప్రభువు, ఆయన సైన్యం రజాకార్ల నుంచి ప్రజలను కాపాడటం కోసం ఎందరో సాయుధవీరులు అశువులు బాశారు. విలీన మండలాల్లో 'సింగరాజు పితూరీ' పెద్ద తిరుగుబాటుగా చరిత్రలో నిలిచింది. వేలేరుపాడు మండలం కట్కూరుకు చెందిన సింగరాజు అనే గిరిజన యువకుడు ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. గోదావరి అవతల రంపచోడవరం, వై.రామవరం, అడ్డతీగల ప్రాంతాల్లో తెల్లదొరలపై మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 'రంపపితూరీ' పేరుతో తిరుగుబాటు చేస్తున్న సమయంలోనే గోదావరికి ఇవతల కుక్కునూరు, వేలేరుపాడులో సింగరాజు తిరుగుబాటు జరిగింది. అందుకే అవతల అల్లూరి తిరుగుబాటును 'రంపపితూరీ'గా పేరుపడగా, ఇవతల సింగరాజు తిరుగుబాటును 'సింగరాజు పితూరీ' గా పిలిచేవారు.

సమాధుల గుట్ట

కుక్కునూరు మండలంలోని రాజీవ్‌నగర్ సమీపంలో సమాధుల గుట్ట అనే పేరుతో ఓ గుట్ట ఇప్పటికీ ఉంది. ఈ గుట్టకు ఓ చరిత్ర ఉంది. రజాకార్ల ఉద్యమంలో రోజుకు పదుల సంఖ్యలో తిరుగుబాటుదారులను చంపేసేవారు. వారందరిని తీసుకెళ్లి ఈ గుట్టపైనే సమాధి చేసేవారు. ఇప్పటికీ ఆ గుట్టపైకి వెళ్తే రాళ్లతో పేర్చిన సమాధులు వందల సంఖ్యలో కనిపిస్తుంటాయి.



పోలవరం వద్ద కుడి, ఎడమ గట్టులను తాకుతూ ప్రవహిస్తున్న గోదారమ్మ

అమ్మో ఆగస్టు 15

పెరుగుతున్న గోదావరి

పోలవరం, న్యూస్‌టుడే: గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గత రెండు రోజులుగా నదికి వరద నీరు వచ్చి చేరుతోంది. సోమవారం పోలవరం వద్ద గోదారమ్మ అఖండ కుడి, ఎడమ గట్టులను తాకి ప్రవహిస్తోంది. మొన్నటి వరకు నదిలో బయటపడిన ఇసుకతిన్నెలు మునిగాయి. ఎగువ రాష్ట్రాల నుంచి నీరు వస్తోంది. ఆగస్టు నెల, అందులోను 15వ తేదీ కావడంతో పోలవరం వాసులతో పాటు జిల్లా ప్రజలంతా భయపడుతున్నారు. 1986 ఆగస్టు 15వ తేదీన సంభవించిన వరద ఉద్ధృతిని తలచుకుంటున్నారు. అప్పట్లో 36 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చింది. దానిని పరిగణనలోకి తీసుకుని పోలవరం ప్రాజెక్టులో స్పిల్‌వే నుంచి 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే విధంగా నీటి పారుదల శాఖ ఆకృతులు రూపొందించారు.

ఆర్మీ ఉద్యోగార్థులకు ఉచిత శిక్షణ

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: విజయనగరంలో అక్టోబరు 6 నుంచి 17 వరకు ఆర్మీ నియామకాల ర్యాలీ నిర్వహించనున్నట్లు సెట్‌వెల్ ముఖ్యకార్యనిర్వాహణ అధికారి కె. శ్రీనివాసులు తెలిపారు. ఈ ర్యాలీలో పాల్గొనే యువతకు సెట్‌వెల్ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. శిక్షణ పొందేందుకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులై పదిహేడున్నర నుంచి 23 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలన్నారు. వివరాల కోసం 08812-238166 నెంబరుకు ఫోన్ చేసి సంప్రదించవచ్చన్నారు.

తెల్లవారిని తరిమిన తెలుగు పద్యం

వీరవాసరం, న్యూస్‌టుడే: భారత స్వాతంత్ర్య సంగ్రామంలో తెలుగు వారి సాహిత్యం తెల్లవారికి ముచ్చెమటలు పట్టించింది. వీరవాసరం గ్రామానికి చెందిన జాతీయ కవి చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు రచించిన రచనలు తెలుగు వారిలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించింది. స్వాతంత్ర్య సంగ్రామం ఉవ్వెత్తున జరుగుతున్న సమయంలో చిలకమర్తి రచించిన తెలుగు పద్యం ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించింది.



వీరవాసరంలో చిలకమర్తి నివాసం (దాచిన చిత్రం) (అంతర్‌చిత్రంలో)చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు

తెల్లవారి టక్కరితనాన్ని చిలకమర్తి ఈ పద్యం ద్వారా ఎండగట్టారు. భారతీయుల సంపదలను తెల్లవారు ఎలా దోచుకుంటున్నారో ఈ పద్యం ద్వారా తెలుగు ప్రజలను తట్టిలేపారు. దేశంలో ఏమి జరుగుతుందో తెలియని సమయంలో చిలకమర్తి 'మనోరమ', 'దేశమాత' అనే పత్రికలను నడిపారు. వాటి ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలియజేయడం ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేశారు.

> 'భరత ఖండంబు చక్కటి పాడియావు
> హిందువులు లేగదూడలై ఏడ్చుచుండ
> తెల్లవారను గడసరి గొల్లవారు
> పితుకుచున్నారు మూతులు బిగియకట్టి'

మహోద్యమంలో మా ఊరు

వీరవాసరం, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సంగ్రామ చరిత్రలో వీరవాసరం గ్రామానికి ఓ ప్రత్యేక స్థానం ఉంది. 1929-30లో గాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో అప్పటి జమిందారీ గ్రామమైన కొణితివాడకు చెందిన 20 మంది ఉద్యమకారులు పాల్గొని జైలుకు వెళ్లారు. 1921లో విరాళాల సేకరణకు వచ్చిన గాంధీజీ వీరవాసరంలోని అప్పటి మార్కెట్ సెంటర్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతాన్ని గాంధీబజారుగా పిలుస్తున్నారు. ఆ జ్ఞాపకాలకు చిహ్నంగా ఆరు దశాబ్దాల క్రితం గాంధీ, నేతాజీ,టంగుటూరి, పొట్టి శ్రీరాములు విగ్రహాలతో మందిరాన్ని నిర్మించారు. అప్పట్లో వీరవాసరంలో బ్రిటీషు వారి పోలీస్‌స్టేషన్ కూడా ఉండేది. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు పోలీస్‌స్టేషన్లపై దాడి చేస్తున్న సమయంలో ఇక్కడి పోలీసులకు చిక్కారు. ఆయన్ను గ్రామంలోని పోలీస్‌స్టేషన్‌లో ఉంచగా కొద్దిరోజులు తర్వాత తప్పించుకున్నట్లు పెద్దలు చెబుతారు. అప్పటి నుంచీ ఈ ప్రాంతాన్ని సీతారామరాజు సెంటర్‌గా పిలుస్తుంటారు. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీషు వారి కంటే ముందుగా దేశానికి వచ్చిన డచ్ వారు వీరవాసరంలో వ్యాపారం నిమిత్తం ఒక భవనాన్ని నిర్మించుకున్నారు. గత కొద్దికాలం క్రితం వరకూ ఆ భవనం చరిత్రకు సాక్ష్యంగా నిలిచింది. ఇటీవలే అభివృద్ధిలో భాగంగా ఆ భవనాన్ని తొలగించారు. డచ్ వారు దేశాన్ని విడిచి వెళ్లిన తర్వాత బ్రిటీషు పాలకులు ఆ భవనం నుంచి తమ కార్యకలాపాలు కొనసాగించినట్లు ఆధారాలు ఉన్నాయి.



మందిరంలో గాంధీ, జాతీయ నాయకులు

వినికిడి సమస్యలున్న వారికి ఉచిత పరీక్షలు

రాజమహేంద్రవరం నగరం, న్యూస్‌టుడే: వినికిడి సమస్యలు ఉన్నవారికి విరన్ తేజ స్పీచ్, హియరింగ్ సొల్యూషన్స్(భీమవరం) ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఉచిత పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ ఎండీ డాక్టర్ కె.దుర్గాప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినికిడి సమస్య అనేక కారణాల వస్తుందన్నారు. జన్యుపరంగా, వాతావరణంలోని కొన్ని రకాల వైరస్‌ల వల్ల రావచ్చన్నారు. చిన్నతనంలోనే వీటిని గుర్తించాలని లేకుంటే భవిష్యత్తులో పలు సమస్యలు వస్తాయన్నారు. వయసు పెరిగే కొద్ది కూడా సమస్యలు రావచ్చన్నారు. ఇటువంటి వారిని గుర్తించేందుకు పలు ప్రాంతాల్లో ఆధునిక ఉపకరణాలతో ఉచిత మెగా శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 16న భీమవారం జేపీ రోడ్డు, 17న తణుకు పాలిటెక్నిక్ కళాశాల, 18న తాడేపల్లిగూడెం జూబ్లీరోడ్డు, 19న పాలకొల్లు లాకులరోడ్డు, 21న జంగారెడ్డిగూడెం పాతబస్టాండ్ వద్ద శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో వినికిడి సమస్యలకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ప్రత్యేక తగ్గింపు ధరలలో వినికిడి యంత్రాలను అందించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో ఆడియోలజిస్ట్ వాసవీలత, అన్విత, విష్ణుప్రియ సేవలను అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు చరవాణి నెంబరు 9393532329లో సంప్రదించాలని సూచించారు.

దెందులూరు



బాధితులకు సాయం అందిస్తున్న చింతమనేని ప్రభాకర్

అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం

అంకన్నగూడెం(పెదవేగి)న్యూస్‌టుడే: పెదవేగి మండలం అంకన్నగూడెంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో రెండిళ్లు కాలిపోయాయి. మేరుగు జమాయమ్మ, మేరుగు దుర్గారావులకు చెందిన ఇళ్లు కాలిపోయాయి. ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ సోమవారం బాధితులను పరామర్శించి ప్రభుత్వ సాయంతో పాటు ఆయన సొంతంగా సమకూర్చిన వంట సామగ్రిని అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

రాట్నాలమ్మ అమ్మవారికి రూ. 50,116 విరాళం

రాట్నాలకుంట (పెదవేగి) న్యూస్‌టుడే: పెదవేగి మండలం రాట్నాలకుంటలోని రాట్నాలమ్మ ఆలయం పునర్నిర్మాణానికి చిత్తూరు జిల్లా తిరుపతికి చెందిన యార్లగడ్డ జయరంగకుమార్ దంపతులు రూ. 50,116 విరాళంగా అందించారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల విజయ వెంకట భాస్కరరావుకు అమ్మవారి సమక్షంలో ఈ మొత్తాన్ని అందించారు.



విరాళం అందిస్తున్న జయరంగ కుమార్

రహదారి ప్రమాదంలో ఒకరికి గాయాలు

సోమవరప్పాడు(దెందులూరు)న్యూస్‌టుడే: పదహారో నెంబరు జాతీయ రహదారిపై దెందులూరు మండలం సోమవరప్పాడు పరిధిలో సోమవారం ఉదయం ద్విచక్ర వాహనం ఢీకొని విజయవాడకు చెందిన పాములపాటి సాంబశివరావుకు గాయాలైనట్లు దెందులూరు పోలీసులు తెలిపారు. విజయవాడకు చెందిన సాంబశివరావు లారీ డ్రైవరుగా పని చేస్తున్నాడు. సోమవారం గుండుగొలను నుంచి విజయవాడ వెళ్తుండగా సోమవరప్పాడు పరిధిలో రవాణాశాఖ అధికారులు వాహనాలు తనిఖీ చేస్తున్నారు. వారికి పత్రాలు చూపడానికి రహదారి దాడుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. బాధితుడు ఏలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

15 మందికి గేదెలు పంపిణీ

రాట్నాలకుంట(పెదవేగి)న్యూస్‌టుడే: ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ పథకం అందేలా చర్యలు చేపడుతున్నామని ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం రాట్నాలకుంటలో రాయన్నపాలెం, రాట్నాలకుంట, నడిపల్లి, న్యాయంపల్లి గ్రామాలకు చెందిన వారికి గేదెలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీల అభివృద్ధిలో భాగంగా ఒక్కో కుటుంబానికి ఒక్కో గేదెను అందిస్తున్నట్లు తెలిపారు. వీటిని జాగ్రత్తగా మేపుకోవడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, రాట్నాలమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల విజయ వెంకట భాస్కరరావు, విజయరాయి సహకార సంఘం అధ్యక్షులు బొప్పన సుధాకర్, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

భూమి కొనుగోలు పథకంపై ప్రచారం

పెదవేగి, న్యూస్‌టుడే: భూమి కొనుగోలు పథకంపై మండల కేంద్రం పెదవేగిలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ వారు ప్రచారం నిర్వహించారు. జిల్లా కన్వీనరు శింగవరపు జ్యోతి మాట్లాడుతూ భూమి ఉంటే కుటుంబానికి భరోసా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో దీనిపై విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా భూమి కొనుగోలు పథకం 2006లో నిలిచిపోయిందన్నారు. ఉప ప్రణాళికతో మళ్లీ అమలులోకి వచ్చిందన్నారు. ఎకరానికి రూ.15 లక్షల వరకు ప్రభుత్వం ఇస్తుందన్నారు. భూమికోసం దరఖాస్తు పేరుతో ప్రచారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్వరకుమారి, ఝాన్సీరాణి, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

తెదేపా మండల కమిటీ సమావేశం

దెందులూరు, న్యూస్‌టుడే: దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ సమావేశం ఉపాధ్యక్షులు వెలమాటి అనిల్‌కుమార్ అధ్యక్షతన దెందులూరులో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. దెందులూరులో ఉన్న వారికి పింఛన్లు మంజూరు చేయడానికి చర్యలు చేపట్టాలని తీర్మానాలు చేశారు.

అక్రమార్కులకే 'ఉపాధి'

తనిఖీల్లో వెలుగుచూసిన అవకతవకలు

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: దస్త్రాల నిర్వహణ సక్రమంగా లేదు.. చనిపోయిన, దూర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న వారికి మస్తర్లు వేసి వేతనాలు చెల్లించారు. అసంపూర్తిగా నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లకూ బిల్లులు ఇచ్చేశారు. మరికొన్ని చోట్ల చెల్లించాల్సిన దానికంటే అదనంగానూ మంజూరు చేశారు. కొలతల పుస్తకాల్లో సిబ్బంది సంతకాలు లేకుండా వేతనాలు ఇచ్చారు. ఏలూరు మండలంలో జరిగిన ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీల్లో వెలుగుచూసిన అక్రమాల జాబితా ఇది. ఏలూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం ఉపాధిహామీ సామాజిక తనిఖీలపై మండల స్థాయి ప్రజావేదిక నిర్వహించారు. ఎంపీపీ మోరు హైమావతి అధ్యక్షత వహించారు. ఏపీడీ వై.దోసిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీఆర్పీలు గ్రామస్థాయిలో గుర్తించిన అభ్యంతరాల నివేదికలను చదివి వినిపించారు. వివరాలు ఇలా ఉన్నాయి.



ప్రజా వేదికలో ఏపీడీ దోసిరెడ్డి తదితరులు

కిక్కిస పేరుతో బొక్కేశారు..

గుడివాకలంకలో 78 చోట్ల కిక్కిస తొలగింపు పనులు చేశారు. వీటికి సంబంధించి మూడు దశల్లో ఫొటోలు తీయాల్సి ఉండగా ఎక్కడా ఈ నిబంధన పాటించలేదు. కొన్ని చోట్ల కిక్కిస తొలగింపునకు సంబంధించి కొలతలు తీయటానికి సాధ్యపడలేదని తనిఖీ బృందం సభ్యులు నివేదికలో పేర్కొన్నారు. పెదయాగినిమిల్లిలో కూడా కిక్కిస తొలగింపునకు సంబంధించి ఫొటోలు లేవు. పైడిచింతపాడులో 407 పనులు చేయగా వీటిలో 58 కిక్కిస తొలగింపునకు సంబంధించినవే. వీటిలో ఏడు చోట్ల కొలతలు తీయటానికి సాధ్యపడలేదని నివేదికలో పేర్కొన్నారు.

చెల్లింపుల్లో అక్రమాలు..

- గుడివాకలంక అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఆయా ఉపాధి పనికి వచ్చినట్లు మస్తర్లు వేసి వేతనం చెల్లించారు. ఇది నిబంధనలకు విరుద్ధమని.. అంగన్‌వాడీ కేంద్రం పనివేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలు వరకు ఉండగా ఆమె ఉపాధి పనికి వెళ్లటం సాధ్యపడదని గుర్తించారు. ఆమెకు చెల్లించిన వేతన మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలని.. ఆయాతో పాటు క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులపై చర్యలు తీసుకుంటామని ఏపీడీ చెప్పారు.
- స్వచ్ఛభారత్‌లో భాగంగా ఒక్కో వ్యక్తిగత మరుగుదొడ్డికి రూ.15 వేలు చెల్లించాల్సి ఉండగా నాలుగు చోట్ల అదనంగా చెల్లింపులు చేశారు. ఆ మొత్తాలను కూడా తిరిగి వసూలు చేయాలని ఆదేశించారు. గ్రామానికి చెందిన మోరు లక్ష్మణ అనే వ్యక్తి మట్టి చదును పనికి వెళ్లకుండా వెళ్లినట్లు మస్తర్లు వేసి రూ.8 వేలు చెల్లించినట్లు తనిఖీ సభ్యులు గుర్తించారు. అయితే ఆ వ్యక్తిని ప్రజావేదిక వద్దకు ఉపాధిహామీ సిబ్బంది తీసుకొచ్చి పనికి వెళ్లినట్లు చెప్పించేందుకు ప్రయత్నించగా పనులు జరిగిన సమయంలో తీసిన వీడియో పుటేజి తమ వద్ద ఉందని తనిఖీ సభ్యులు తెలిపారు.
- మొండికోడులో గుర్రపుడెక్క తొలగింపునకు సంబంధించి హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న భార్యభర్తలకు మస్తర్లు వేసి వారి బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమచేశారు. దీనిపై విచారించాలని ఏపీడీ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది ఈ గ్రామంలో మొక్కలు నాటినట్లు దస్త్రాల్లో నమోదు చేసి చెల్లింపులు చెల్లించారు. కానీ క్షేత్రస్థాయిలో ఒక్క మొక్క నాటినట్లు కూడా ఆనవాళ్లు లేవని తనిఖీబృందం సభ్యులు ప్రజా వేదిక దృష్టికి తీసుకొచ్చారు.
- ఇదే గ్రామంలో ఒక మహిళ ప్రసవించిన రోజు నుంచి వారం రోజుల పాటు ఉపాధి పనులకు వెళ్లినట్లు మస్తర్లు వేశారు. దీనికి సంబంధించిన సొమ్మును రికవరీ చేయాలని ఉపాధిహామీ పథకం పీవోను ఆదేశించారు.
- పైడిచింతపాడులో నాటిన మొక్కల్లో 45 శాతం మాత్రమే బతికినట్లు తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. చనిపోయిన వాటి స్థానే మళ్లీ మొక్కలు నాటాలని ఏపీడీ ఆదేశించారు. ఇదే గ్రామంలో కూలీలకు నీడ కల్పించేందుకు టెంట్లు పంపిణి చేసినట్లు లెక్కల్లో చూపారు.

ఉపకార వేతనాలు..

ఆమ్‌ఆద్మీ, అభయహస్తం పథకాలకు సంబంధించి విద్యార్థులకు చెల్లించే ఉపకార వేతనాల పంపిణీలో కూడా అవకతవకలు జరిగినట్లు తనిఖీ బృందం సభ్యులు గుర్తించారు. చాటపర్రులో 33, కోమటిలంకలో 2, చొదిమెళ్లలో 10, గుడివాకలంకలో 6, మొండికోడులో 3, శ్రీపర్రులో 10, మల్కాపురంలో 2 చొప్పున అవకతవకలు జరిగినట్లు గుర్తించారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు..

ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు సంబంధించి గుడివాకలంకలో భర్త బతికి ఉండగానే 8 మందికి వితంతు పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. 65 ఏళ్ల లోపు వయసు వారికి కూడా వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు గుర్తించారు. మల్కాపురం, పోణంగిలో అంగన్‌వాడీ సిబ్బంది కొందరు పింఛన్లు పొందుతున్నట్లు గుర్తించారు. కాట్లంపూడిలో ఒక పురుషుడు కూడా వితంతు పింఛను పొందుతున్నట్లు గుర్తించారు.

భక్తి శ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

తిమ్మనీడు, ఏపూరు, కొత్తూరు (పెదపాడు), న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. తిమ్మనీడులోని భారతీయ విద్యాభవన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు కృష్ణాష్టమి విశిష్టత గురించి పాఠశాల ప్రిన్సిపల్ కేతినీడి జైనేంద్రకుమార్ వివరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కొత్తూరులో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామివారి గ్రామోత్సవం నిర్వహించారు. చిన్నారులు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ఉట్టిగొట్టేందుకు యువకులు ఉత్సాహాన్ని చూపారు. వట్లూరు, వసంతవాడ, వేంపాడు, కొత్తముప్పర్రు తదితర గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను జరుపుకొన్నారు.



కొవ్వలిలో కృష్ణునికి పూజలు



ఉట్టి కొడుతున్న విద్యార్థులు

దెందులూరు, పోతునూరు, కొవ్వలి (దెందులూరు) న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఆలయం లేని చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకుని పూజలు చేశారు. పోతునూరు, దెందులూరు, కొవ్వలి తదితర గ్రామాల్లో ఉదయం పూజలు, గోపూజలు నిర్వహించారు. దెందులూరు మండలం పోతునూరులో యాదవులపేటలోని కృష్ణుని ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం, విశ్వహిందూ ధర్మ ప్రచార పరిషత్ వారు ఆర్థికసాయం అందించారు. ఉదయం ఇక్కడ గోపూజ అనంతరం స్వామివారికి పూజలు చేశారు. కొవ్వలిలోని ఆలయంలో పూజలు నిర్వహించారు. దెందులూరు తదితర గ్రామాల్లో పూజలు చేశారు.

గార్లమడుగు(పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం గార్లమడుగు శివారు వెంకటకృష్ణాపురంలోని కృష్ణుని ఆలయంలో ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ సోమవారం పూజలు చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఆయన పూజలు చేశారు.

నడిపల్లి(పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం నడిపల్లిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పార్టీ దెందులూరు నియోజకవర్గ కన్వీనరు చౌటపల్లి విక్రంకిషోర్, పార్లమెంటు సమన్వయకర్త గణపతిరాజు, మండల కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టించి, పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.

భోగాపురం(పెదవేగి), న్యూస్‌టుడే: పెదవేగి మండలం భోగాపురంలోని విజ్ఞాన్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ బీఎస్ఎస్ మణి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. నాట్యాలు, ఉట్టికొట్టడం వంటి కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణాష్టమి ప్రాముఖ్యంతో పాటు కృష్ణుడు కారణ జన్ముడని తెలిపారు. కార్యక్రమంలో మేనేజరు బి.అప్పారావు, ఉపసాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సినీ మాలు

ఏలూరు

విజయలక్ష్మి విమ్యాక్స్1	**నేనే రాజు నేనే మంత్రి**
విజయలక్ష్మివిమ్యాక్స్2	**గ్రీన్‌కార్డు**
అంబిక లిటిల్	**టాయిలెట్**
అంబిక డీలక్స్	**నేనే రాజు నేనే మంత్రి**
అంబికామినీ	**జయ జనాకి నాయక**
సత్యనారాయణ మినీ	**గౌతమ్‌నంద**
సత్యనారాయణ	**లై**
సాయిబాలాజీ	**లై**
బాలాజీ	**జయ జనకి నాయక**
క్రాంతి	**జయ జనకి నాయక**


దెందులూరు



స్వాతంత్ర్య సమరయోధుల పురిటిగడ్డ పోతునూరు

పోతునూరు(దెందులూరు)న్యూస్‌టుడే

ఎందరో మహానుభావులు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించారు. వారికి స్వార్థం తెలియదు. అంతా దేశభక్తికి దాసోహం. బ్రిటిషు వారి పాలనను అంతం చేయడానికి నాటి తరం వారు తమ వంతు కృషి చేశారు. కొందరు జైలు జీవితాలు గడిపారు. రైతు ఉద్యమాలు నడిపారు. అలా స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారిలో దెందులూరు మండలం పోతునూరు గ్రామానికి చెందిన వారు తొమ్మిది మంది ఉన్నారు. 1929లో మహాత్మ గాంధీ పోతునూరు విచ్చేశారు. ఈ సందర్భంగా లూసీవాణి పఠన మందిరానికి శంకుస్థాపన చేశారు. ఇందుకు త్రిపురనేని మహాలక్ష్మి రూ. 6 వేలు విరాళాన్ని కలగర రావమ్మ జ్ఞాపకార్థం ఇచ్చారు. అప్పటికే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొంటున్న వారు ఆయన రాకతో మరికొంత మంది చేరారు. ఒకే ఇంటిపేరు గలవారు ఎక్కువ మంది ఈ పోరాటంలో పాల్గొన్నారు. ఇంత మంది సమర యోధులు ఉండటం వల్ల స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గ్రామంలో అభివృద్ధి పనులకు ఎంతో ప్రాధాన్యత పెరిగింది.



కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి | సర్దార్ కొమ్మారెడ్డి ఆంజనేయులు | కొమ్మారెడ్డి సోమబ్రహ్మం | కొమ్మారెడ్డి కుటుంబరావు | కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావు | వీరమాచనేని వెంకట నారాయణ | కొమ్మారెడ్డి బాపయ్య చౌదరి | కొమ్మారెడ్డి వెంకట నారాయణ | కొమ్మారెడ్డి సూర్యనారాయణ

☛ **కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి** బ్రిటీషు వారి పాలనాకాలంలో రైతులు పడుతున్న ఇబ్బందులపై 1,512 మైళ్లు పాదయాత్ర చేశారు. ఇచ్ఛాపురం నుంచి మద్రాసు వరకు 1937 జులై నుంచి 1938 మార్చి వరకు పాదయాత్ర సాగించారు. బ్రిటీషు వారి ఆదేశాలను బేఖాతరు చేస్తూ పాదయాత్రను కొనసాగించారు. ఈ యాత్రలో వేలాది మంది రైతులు పాల్గొని బ్రిటీషు వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

☛ **సర్దార్ కొమ్మారెడ్డి ఆంజనేయులు** బ్రిటీషు వారి కాలంలో మునసబుగా చేశారు. సర్దార్ బిరుదు పొందిన కొందరిలో ఈయన ఒకరు. బ్రిటీషువారి పాలనకు వ్యతిరేకంగా పనిచేశారు.

☛ **కొమ్మారెడ్డి సూర్యనారాయణ** బ్రిటీషు ప్రభుత్వాన్ని తరిమికొట్టడంలో ఈయన పాల్గొన్నారు. భీమడోలులోని చక్కెర కర్మాగారం వ్యవస్థాపకులు. ఏలూరు ఎంపీగా పనిచేశారు.

☛ **కొమ్మారెడ్డి సోమబ్రహ్మం(బ్రహ్మయ్య), కొమ్మారెడ్డి కుటుంబరావు,. కొమ్మారెడ్డి బాపయ్య చౌదరి, కొమ్మారెడ్డి వెంకట నారాయణ, కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాద్‌లు** స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. వారి స్థాయిలో పోరాటాలు చేస్తూ ముఖ్య నాయకులకు తోడుగా ఉంటూ పోరాడారు.

☛ **వీరమాచనేని వెంకట నారాయణ** స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. అనంతరం పీసీసీ అధ్యక్షునిగా, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా, ప్రణాళిక శాఖామాత్యులుగా పనిచేశారు.

కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న లారీ స్వాధీనం

రామచంద్రపురం (పెదపాడు), న్యూస్‌టుడే: ఫంగస్ చేపల చెరువుల్లో మేతగా వినియోగించేందుకు కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నట్లు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయవాడ నుంచి పెదపాడు మండలంలోని వీరమ్మకుంట గ్రామంలోని చేపల చెరువుల్లో చేపల మేతగా వినియోగించేందుకు లారీలో కోళ్ల వ్యర్థాలను తరలిస్తుండగా సోమవారం రామచంద్రపురం వద్ద లారీని గుర్తించారు. దీంతో లారీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

గ్రామ దర్శిని

పెదపాడు, న్యూస్‌టుడే:

జయపురం (పెదపాడు), న్యూస్‌టుడే: గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైందని గ్రామస్థులు తెలిపారు. పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. సమస్యకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి వై.వి.ఎస్.ఆర్.ప్రసాద్ మాట్లాడుతూ పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కడిమికుంట, సకలకొత్తపల్లి (పెదపాడు): గ్రామంలో అంతర్గత రహదారులు అధ్వానంగా ఉన్నాయని గ్రామస్థులు తెలిపారు. రహదారులను మెరుగుపర్చేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఉపాధి హామీ పనుల్లో అభివృద్ధి చేస్తామని సర్పంచి లావేటి హేమసుందరబాబు తెలిపారు.

అడుగు ముందుకు.. ఆరడుగులు వెనక్కి

అభివృద్ధి పరిమితం.. సమస్యలు అనేకం

కలపర్రు, కొక్కిరపాడు (పెదపాడు), న్యూస్‌టుడే

మండలంలోని కలపర్రు, కొక్కిరపాడు గ్రామాల పరిస్థితి ఒక కంట కన్నీరు..మరోకంట పన్నీరులా ఉంది. అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. ఓ వైపు అంతర్గత రహదారులన్నీ సీసీ రహదారులుగా అభివృద్ధి చేస్తుండగా మరో వైపు సమస్యలు చుట్టుముడుతున్నాయి. గతంలో ఎన్నడూ లేనంతగా అంతర్గత రహదారులను ఉపాధి హామీ నిధులతో సీసీ రహదారులుగా అభివృద్ధి చేశారు. నీరు-చెట్టు కార్యక్రమంలో పలు సాగునీటి చెరువుల పూడికతీత పనులు చేశారు. కలపర్రులో భూగర్భ డ్రైనేజీ నిర్మాణాన్ని ప్రారంభించారు. పనులు శరవేగంగా సాగుతున్నాయి. మంచినీటి చెరువును అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారు.



కొక్కిరపాడు:అభివృద్ధికి నోచుకోని ఇందిరమ్మ కాలనీ

ఇందిరమ్మ కాలనీని అభివృద్ధి చేయాలి

కొక్కిరపాడు, కలపర్రు గ్రామాల మధ్య ఉన్న ఇందిరమ్మ కాలనీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉంది. కాలనీ ఏర్పడి దాదాపు పది సంవత్సరాలు కావస్తున్నా అంతర్గత రహదారుల ఊసే మరిచారు. అరకొర సౌకర్యాలతో కాలనీవాసులు నెట్టుకొస్తున్నారు. ఇది కలపర్రు గ్రామానికి ఆనుకొని ఉండటంతో కలపర్రు వాసులు ఇబ్బందులు పడుతున్నారు. మరుభూమిని అభివృద్ధి చేయాల్సి ఉందని గ్రామస్థులు తెలిపారు.



సీసీ రహదారులుగా అభివృద్ధి పరిచిన దృశ్యం

● వేంపాడులో మంచినీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. దీన్ని గమనించిన ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ నూతన ట్యాంక్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కానీ నేటికి అది కార్యరూపం దాల్చలేదు.

● జాతీయ రహదారి నుంచి కొక్కిరపాడు గ్రామానికి వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా తయారైంది. తాత్కాలికంగా మరమ్మతులు చేయించారు. కానీ పలుచోట్ల రహదారి గోతులుపడి ప్రమాదకరంగా మారింది. దీన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నాం

కలపర్రు, కొక్కిరపాడు గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నట్లు ఆయా గ్రామాల సర్పంచులు నూకల నాగేశ్వరరావు, పామర్తి రంగారావులు తెలిపారు. ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్ సహకారంతో ఎన్నడూ లేనంతగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అమలు చేసినట్లు వారు వెల్లడించారు. మిగిలిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

స్వాతంత్ర్యదిన వేడుకలకు ఏర్పాట్లు సిద్ధం

ఏలూరు గ్రామీణ న్యూస్‌టుడే: వాడవాడలా స్వాతంత్ర్యదినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలు ముస్తాబయ్యాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలను జెండాలతో అలంకరించారు. మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేశారు. పాఠశాలల్లో నిర్వహించిన ఆటల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ, తదితర పోటీలకు సంబంధించి విజేతలకు బహుమతులు అందచేయనున్నారు. వీటితో పాటు గ్రామాల్లోని కూడళ్లలో స్వాతంత్ర్యదిన వేడుకలు నిర్వహించనున్నారు.

మద్యం దుకాణం తొలగించాలంటూ ఆందోళన

మలకచర్ల(దెందులూరు) న్యూస్‌టుడే: దెందులూరు మండలం మలకచర్ల గ్రామంలో నివాసాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం దుకాణాన్ని తొలగించాలంటూ స్థానిక మహిళలు సోమవారం సాయంత్రం ఆందోళన చేశారు. స్థానిక మహిళలు మద్యం దుకాణం వద్దకు వచ్చి నినాదాలు చేశారు. దీనికి సంబంధించి మీకోసంలో ఫిర్యాదు చేయగా అబ్కారీశాఖ అధికారులు వచ్చి పరిశీలించారు. ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో సోమవారం ఆందోళన చేశారు.






CLASSIFIEDS


PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS











BUSINESS SERVICES

BUSINESS OFFER

రూ.75,000/-లకే పేపర్ ప్లేట్స్ మెషిన్లు కలవు. రా మెటీరియల్ సప్లై చేస్తాం, గవర్నమెంట్ రిజిస్టర్డ్ కంపెనీ. సంప్ర॥ Cell: 91548 29851.

తక్కువ పెట్టుబడితో ఇంట్లో ఉంటూ పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరకు ఇస్తాం, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. Cont: సాయివిగ్నేష్ ఏజెన్సీస్. ✆ 90302 68788.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. ✆ 90302 68788, రాజమండ్రి.

WANTED

ఫిజికల్ షేర్లు, డిలిస్టెడ్ షేర్లు, ఇండోపిల్ ఇండస్ట్రీస్ షేర్లు కొనబడును. Contact Cell: 97048 72920.

COMPUTER EDUCATION

"ఫ్రీడమ్ ఫెస్ట్" ఆఫర్: మూడే 3 రోజుల్లో ఎమ్.ఎస్. ఆఫీస్ కంప్యూటర్ కోర్సు నేర్చుకోండి! కోర్సు జరుగు తేదీలు 13,14,15 ఆగస్టు 2017 రో.కి 4 గం॥లు "ఫీ" రూ॥ 499/-. సంప్ర॥ 76750 83887.

EDUCATION

S.V.J. AGL Polytechnic College Kaviti - Srikakulam. Seats Available AGL DIP (AD) we need English Lecturer. Cont: 9440212469.

Direct One Sitting 10th Class, Inter, B.Com, B.Sc, BBA, MA, B.Ed, MBA (Ent). Vizag Cont: ✆ 7032836573.

DISTANCE EDUCATION

ONE SITTING: Year wise 10th, Inter, Degree/PG, B.A., B.Com, B.Sc., M.A, M.Com, M.Sc., MBA, Diploma, B-Tech, Lotus, Jrg ✆ 91105 66764, 94417 60820.

ONE SITTING/ Year wise 10th, Inter, డిగ్రీ/PG, BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, Diploma, B.Tech. SV, Rjy. ✆ 78424 24824, 84999 94456.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747.

WEIGHT LOSS CENTER

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. ✆ 7207923776

PEOPLE CARE

OLD AGE HOME

సత్యం ఓల్డేజ్ హోం సత్రంపాడు, ఏలూరు, వృద్ధులు, పక్షవాతం మంచాన ఉన్నవారికి అన్ని సదుపాయాలతో సం॥ 84659 22333/ 72889 54321.

REAL ESTATE

FLAT FOR SALE

1 లక్షకే తూ॥ఫే 2 BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నల్లజర్లలో మిగిలిన అమౌంట్‌కి బ్యాంక్ లోన్ సదుపాయం ఏవరికైనా!!! 93937 22222, 93942 36699.

మంగళగిరి – తెనాలి రోడ్‌లో నేషనల్ హైవే దగ్గర న్యూలగ్జరీ 2, 3 బెడ్‌రూమ్ ఫుల్‌ఫినిష్డ్ ఫ్లాట్స్ అన్ని అత్యాధునిక వసతులతో చ॥అ॥ 3200/-లకే అమ్మకం. ✆ 92468 84929.

HOUSE FOR SALE

ఏలూరు, సత్రంపాడు టెలికం నగర్, రోడ్ నెం.1 నందు 160 చ॥గ॥లో క్రొత్తగా నిర్మించిన G+1 (2B/R - Each Floor) ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. ✆ 94901 71955, 91774 33769.

చాటపర్రు గ్రామం, బాబూఖాన్ గూడెంలో నాలుగువైపుల ప్రహరీ గోడ, ఓవర్‌హెడ్ ట్యాంక్, పైపులైన్లు, మోటారు, అన్నీ శానిటరీ ఫిట్టింగులతో 1300 ప్లింత్ ఏరియాలో నూతనంగా నిర్మించబడిన నివాస భవనం అమ్మబడును. ఆసక్తిగలవారు వివరాలకై 98480 87078 పై సంప్రదించండి.

RJY-3 Km బెస్ట్‌ప్రైస్ నుండి పిడింగొయ్యి రోడ్డులో నూతనంగా నిర్మించిన 184 చ॥గ॥ 2 BHK, E/F ఇండిపెండెంట్ హౌసెస్ అమ్మకమునకు కలవు. సెల్: 98855 66143/ 98496 08987.

LAND FOR SALE

గొల్లలకోడేరు SS ఎస్టేట్స్ నందు ప్లాట్స్ 46-47 అమ్మకం. ప॥ఫే॥ 7 సెంట్లు 5 అడుగులు, బొండు ఇసుక పూడికతో, వాటర్, కరెంటు సౌకర్యం, ✆ 91777 31719.

PLOT FOR SALE

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 95057 22843.

నరసాపురంనకు 6 కి॥మీ॥ దూరంలో తారురోడ్డుకి ఆనుకొని 15 సం॥ల వయస్సు గల 40 సెంట్ల మామిడితోట (సెంటు లక్షన్నర) అమ్మకమునకు కలదు. ✆ 90148 85336.

AP రాజధానిలో SRM, VIT యూనివర్సిటీలకు చేరువలో CRDA అప్రూవల్‌తో 114 ఎ. గేటెడ్ కమ్యూనిటీ "శ్రీసిటీ" లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌కై సంప్ర: 094904 50177.

ఆంధ్రారాజధాని అమరావతికి 5kms దూరంలో CRDA అప్రూవల్ ఎక్స్‌ప్రెస్ హైవే & IRR ఆనుకొని వెంచర్లు కలవు. బ్యాంక్ లోన్ కలదు. ✆ 9951365143.

నల్లజర్ల మం॥ అనంతపల్లి గ్రామంలో శివాలయం రోడ్‌లో ప॥ ఫే॥ మేడలో ఉత్తరం వైపు సగభాగం మరియు తూ॥ఫే॥ 2 సెంట్లు స్థలం అమ్మకం. సంప్ర॥ 94927 22680.

REPAIRS

LED, LCDలు A/cలు ఫ్రిజ్‌లు, మైక్రోఓవెన్స్ అన్ని కంపెనీలు సీనియర్ టెక్నీషియన్స్‌తో మీఇంటి వద్దనే రిపేరు Specialist: LED, LCDలు గ్యారంటీగా చేయబడును, బాలాజీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036.

JOBS

Wanted Sales Manager & Field Officers for Reputed Ice Cream Mfrs. in AP, Min 6 Months Exp. Attractive Salary + Incentives. ✆ 98485 59660.

WANTED Lady teachers to teach primary classes Sub. Science, Telugu, Q. D.Ed./ B.Ed/ Degree/P.G. Variant Primary School. RR Peta, Eluru, ✆ 97059 12338.

అర్జెంట్‌గా కావలెను. హైద్రాబాద్, రాజమండ్రి, వైజాగ్, నక్కపల్లిలో ప్రముఖ MNC ఫార్మాసిటీ కం॥లో హెల్పర్స్, ప్యాకర్స్, సె॥గార్డ్స్, టెలికాలర్స్ కావలెను. అ: 5th - డిగ్రీ. జీ॥ 12,600/- to 18,000/- ✆ 7661801231

భీమవరం RTC డిపోలో A/C బస్‌లో పనిచేయుటకు అటెండర్స్ కావలెను. ✆ 77802 10799.

డైరెక్ట్ జాబ్ నర్సింగ్ కేర్, పేషెంట్ కేర్ (M/F) స్టాఫ్ కావలెను. జీ॥ 8000-16000/- వరకు ఉచిత వసతి + భోజనం చదువున్నా లేకున్నా ✆ 9966310431/ 9010137634.

ఏలూరు– Opp: జిల్లా కోర్టు గాయత్రి టెక్నాలజీస్‌లో పనిచేయుటకు నెట్ వర్కింగ్ & సిస్టమ్ సర్వీస్ ఇంజనీర్స్ కావలెను. సంప్ర॥ 90101 34999.

ఏలూరులో ప్రముఖ ల్యాబ్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన ల్యాబ్ టెక్నీషియన్లు (MLT), రిసెప్షనిస్ట్ & ఆఫీస్ బాయ్స్ కావలెను. ✆ 99899 65777, 91773 43222.

ఏలూరు జిరాక్స్ షాపులో పనిచేయుటకు అవివాహితులైన లేడి వర్కర్స్ అర్జంటుగా కావలెను. జీ॥ 4 వేలు, చదువు అనుభవం అవసరం లేదు. వెంటనే సంప్ర: లతా జిరాక్స్, కోర్టు సెంటర్.

పాలకొల్లులో ప్రముఖ ల్యాబ్ నందు పనిచేయుటకు ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. జీతం: 5 వేల నుండి 10 వేలు. ✆ 94405 60449.

తాడేపల్లిగూడెంలో వాల్యుయర్ ఆఫీస్‌నందు పనిచేయుటకు అనుభవం కల కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. 98481 44556.

తాడేపల్లిగూడెం, పాలకొల్లు ఏరియాలలో పనిచేయుటకు అంబులెన్స్ డ్రైవర్లు కావలెను. ✆ 92464 77594, 93944 78999.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24 గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 8 వేలు, భో+వసతి ఫ్రీ. సం॥ పాస్టర్ శామ్యేల్. ✆ 95736 02911/ 83418 26233.

వీరవాసరం/ హైదరాబాద్‌లో ఇంటిలో వుండి వంట చేయటానికి ఏ బాదరాలేని ఆడవారు/ అమ్మాయిలు కావలెను. సెల్: 9391064590

టెలికమ్యునికేషన్ (సెల్‌టవర్స్) ప॥గో॥జిల్లాలో పనిచేయుటకు ITI అర్హత కలిగిన టెక్నీషియన్స్ మరియు డిగ్రీ చదివిన అభ్యర్థులు కావలెను. ✆ 91773 01107.

పద్మప్రియ ఫైనాన్స్‌లో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్, అకౌంటెంట్, టెలికాలర్స్ కావలెను. ఇంటర్వ్యూ: 16.8.17 (బుధ) టైమ్: 10 am to 5 pm. 1st ఫ్లోర్, గాదేవారివీధి, వసంత మహల్ ఎదురు, పవర్‌పేట్, ఏలూరు. ✆ 93924 88877, 88855 73992

RELANCE, BIGBAZARలోకి (సిట్టింగ్, నో టార్గెట్ జాబ్స్) రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, ఫ్లోర్ ఎగ్జిక్యూటివ్స్, క్యాషియర్స్ కావలెను. M/F, Q: SSC - డిగ్రీ, వ: 19-28. ✆ 99664 03491.

ఏలూరు RRపేటలోని ప్రముఖ హోమియో హాస్పటల్‌లో పని చేయుటకు 10th ఆపైన చదివి R.Rపేట దగ్గరలో ఉండే పెళ్లికాని స్త్రీ అభ్యర్థులు కావలెను. ✆ 9440183626.

తాడేపల్లిగూడెం ఆడిటర్‌గారి ఆఫీసులో పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన యువకులు కావలెను. ✆ 94411 22700.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

ఏలూరు– సురేష్ కంప్యూటర్ షాపులో వర్కు చేయుటకు బోయ్స్ కావలెను. అ. 10th-డిగ్రీ వెంటనే సంప్ర. 94403 46928.

ముసలివారికి మంచాన ఉన్నవారికి 24 గం॥లు సేవలు చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. భోజనం+ వసతి+ జీతం. ✆ 91216 39596, 90630 10428.

ప్రముఖ డయాబెటిక్ ప్రోడక్ట్స్ ప్రమోషన్స్ కొరకు RMP's, మెడికల్ రిప్రజంటేటివ్స్ ల్యాబ్ టెక్నీషియన్స్, నెట్‌వర్క్ లీడర్స్ కావలెను. ✆ 91540 46189.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు కావలెను Room+భోజనం, వసతి కలదు. ✆ 96429 30025/ 90303 20007/ 9248064121/ 8332970550.

పురుషోత్తపట్నం (తూ॥గో॥), నారాయణపురం (ప॥గో॥)లలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. P.F. సౌకర్యం కలదు. జీతం: 9,200/-. ✆ 99898 96631, 99122 71881.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగ పట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ కోడిగ్రుడ్ల ధర

★ గోదావరి జోన్
రైతు ధర రూ. 3.57 పై॥
★ తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. 3.57 పై॥

క్షీరారామంలో వైభవంగా లక్ష పసుపుకొమ్ముల పూజ



అమ్మవారికి లక్ష పసుపుకొమ్ముల పూజ చేస్తున్న అర్చకులు



సామూహిక పూజలో పాల్గొన్న మహిళలు

పాలకొల్లు పట్టణం, న్యూస్‌టుడే: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో సామూహిక లక్ష పసుపుకొమ్ముల పూజ సోమవారం కనులపండువగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో మండపంపై పార్వతీ అమ్మవారు, గణపతి, కుమారస్వామి వార్లను పీఠంపై నెలకొల్పి ప్రత్యేక పూజలు చేశారు. అభిషేకపండితులు భమిడిపాటి వెంకన్న బ్రహ్మత్వంలో విఘ్నేశ్వరపూజ, లలితా సహస్రనామం, లలితా, లక్ష్మీ అష్టోత్తర శతనామం, అమ్మవారి ఆవాహన తదితర పూజలు నిర్వహించారు. అమ్మవారిని కదంబ పుష్పాలతో అలంకరించారు. అనంతరం అమ్మవారి గాజులు, పసుపుకొమ్ములు భక్తులకు పంచిపెట్టారు. సాయంత్రం స్వామివారికి పంచహారతుల సేవ నిర్వహించారు. కళారాధన నివేదనలో భాగంగా పాలకొల్లుకు చెందిన వరదా కోటేశ్వరరావుచే శివారాధనలో ఓం నమఃశివాయ వ్యాఖ్యానం చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజి, ధర్మకర్తలు కలిదిండి సత్యనారాయణరాజు, నాళం బాబి, తమిరి వెంకటేశ్వరరావు, కోరుకొండ సుబ్బారావు, సిబ్బంది ఎం. స్వామి, తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొని సామూహిక పూజలు నిర్వహించారు.

PERSONAL CLASSIFIEDS

BIRTHDAY GREETINGS







ఎమ్మెల్యే రామాంజనేయులు చేతుల మీదుగా విరాళం అందజేస్తున్న దాత కుటుంబ సభ్యులు

నిత్యాన్నదాన పథకానికి రూ.1.10 లక్షల విరాళం

మావుళ్లమ్మ ఆలయం (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: భీమవరం పట్టణ ఇలవేల్పు మావుళ్లమ్మ అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన బీవీవీఎస్ఎన్. రాజు కుటుంబ సభ్యులు రూ. 1.10 లక్షలు విరాళం సోమవారం అందించారు. శాసనసభ్యుడు పులపర్తి రామాంజనేయులు చేతులు మీదుగా ఆలయ ఇన్‌ఛార్జి ఈవో చక్రధరరావుకు అందజేశారు. దాతకు ఆలయం తరపున శేషవస్త్రం, ప్రసాదం అందించారు.

మావుళ్లమ్మకు ఆడపడుచు సారె

మావుళ్లమ్మ ఆలయం (భీమవరం ఆధ్యాత్మికం), న్యూస్‌టుడే: శ్రావణమాసం పురస్కరించుకుని మావుళ్లమ్మ అమ్మవారికి పట్టణానికి చెందిన కారుమూరి ప్రకాష్ కుటుంబ సభ్యులు, పెరుమాళ్లగుప్త కుటుంబ సభ్యులు మేళతాళాలతో 'ఆడపడుచు సారె' సోమవారం అందజేశారు. ధర్మకర్తల మండలి సభ్యులు సారె తెచ్చిన భక్తులకు స్వాగతం పలికి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. ఉప ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మ సారెను భక్తులకు పంపిణీ చేశారు.



మావుళ్లమ్మ సన్నిధిలో ఆడపడుచు సారెతో కారుమూరి ప్రకాష్, పెరుమాళ్లగుప్త కుటుంబ సభ్యులు

ప్రైవేటుకు ముకుతాడు

(మొదటిపేజీ తరువాయి) ఉందో లేదో పరీక్ష చేయించాలి. తర్వాతే సంబంధిత చెరువులో చేపలు, రొయ్య పిల్లలు రైతు వేసి సాగును ప్రారంభిస్తాడు. అలా చేయకుండా కొంత మంది కొన్ని సందర్భాల్లో ఇష్టం వచ్చినట్లు సాగు చేయడంతో వివిధ రకాల వ్యాధులు సోకి అది మొత్తం ఆక్వా రంగంపైనే తీవ్ర పరిణామాలను చూపించింది. కోట్లాది రూపాయల నష్టం వచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దాంతో రైతులు సాగు ప్రారంభం నుంచి చేపలు, రొయ్యలు పట్టుబడి పట్టే వరకూ వివిధ దశల్లో పరిశోధన కేంద్రాల్లో పరీక్షలు చేయించక తప్పడం లేదు. ఇందుకు అవసరమైన పరిశోధన కేంద్రాలు ప్రభుత్వం ఆధ్వర్యంలో లేవు. ప్రైవేట్ ల్యాబ్‌లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి కర్షకులది. ప్రస్తుత ప్రభుత్వం ఆక్వా రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టడంతో గతేడాది ఏలూరు, ఆకివీడు, భీమవరంలో రూ.కోట్లు వెచ్చించి ఆక్వా పరిశోధనా కేంద్రాలను ఏర్పాటు చేసింది. అంతే కాదు అక్కడ అనుభవం కలిగిన నిపుణులను అందుబాటులో ఉంచింది. రానున్న రోజుల్లో మరిన్ని చోట్ల అలాంటివి ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు చేస్తోంది.

ప్రైవేటు కేంద్రాలే దిక్కు

పూర్వం నుంచి జిల్లాలో ఉన్న ఆక్వాసాగుదారులకు ప్రైవేటు ఆక్వా పరిశోధనాలయాలే దిక్కవుతూ వస్తున్నాయి. ఏటా వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆక్వా రంగం ద్వారా లభిస్తున్నప్పటికీ గత ప్రభుత్వాలు ఆ రంగం అభివృద్ధికి తీసుకున్న చర్యలు దాదాపుగా ఏమీ లేవనే చెప్పాలి. రైతులు అవసరాన్ని సొమ్ము చేసుకోవడానికి కొంతమంది ఇష్టం వచ్చిన చోట పరిశోధన కేంద్రాలు అంటూ ఏర్పాటు చేసి నిబంధనలు ఏ మాత్రం పాటించడంలేదు. ఎలాంటి సౌకర్యాలు ఉండవు. రైతులు తీసుకొచ్చే చేపలు, రొయ్యల శాంపిళ్లను వేరే పరిశోధన కేంద్రానికి పంపించి అక్కడ ఇచ్చిన నివేదికను అందజేస్తున్నారు. అంతే కాకుండా ఎక్కడా ప్రమాణాలు పాటించడం లేదు. ఈ విషయాలు ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో తేలింది. జిల్లాలో 18 పరిశోధన కేంద్రాలకు మత్స్య శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు. వాటిని జీవో 49 ప్రకారం మరోసారి దరఖాస్తు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు.

జిల్లాలో ఆక్వా సాగు తీరు

చేపల సాగు విస్తీర్ణం	: 2 లక్షల ఎకరాలు
రొయ్యల సాగు విస్తీర్ణం	: 80 వేల ఎకరాలు
ఏటా వస్తున్న ఆదాయం	: రూ.25 వేల కోట్లు
ప్రైవేటు పరిశోధనాలయాలు	: 44
ఇటీవల నోటీసులు అందజేసినవి	: 18

నిబంధనలు పాటించాల్సిందే



ప్రైవేటు ఆక్వా పరిశోధనా కేంద్రాల నిర్వాహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాల్సిందే. లేదంటే ఆక్వా రంగం దెబ్బతినే అవకాశం ఉంది. అందుకే ఆయా కేంద్రాల వారు ప్రమాణాలు పాటించేలా మా వంతుగా ప్రయత్నాలు ప్రారంభించాం. అసలు సౌకర్యాలు లేని వాటికి నోటీసులు జారీచేశాం. ఇక నుంచి అన్ని కేంద్రాల వారు జీవో 49 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. కేంద్రాల బోర్డుపైన రిజిస్ట్రేషన్ సంఖ్యను రాయించాలి. ప్రతి రైతుకు పరిశోధనల అనంతరం ఇచ్చే నివేదిక పత్రంపై ఆ కేంద్రం రిజిస్ట్రేషన్ సంఖ్యను వేయాలి. దాని వల్ల తప్పు పరీక్షల నివేదికల వల్ల రైతులు నష్టపోతే పరిహారం పొందడానికి అవకాశం ఉంటుంది. **- అంజలి, సంయుక్త సంచాలకురాలు, మత్స్య శాఖ, ఏలూరు**

అందరికీ మేలు



ఆక్వా పరిశోధనా కేంద్రాల నిర్వహణలో ప్రమాణాలు పాటించడం వల్ల ఆక్వా రంగం అన్ని విధాలుగా బాగుండి అందరికీ మేలు జరుగుతుంది. పక్కాగా పరీక్షలు చేసి వచ్చిన నివేదిక వివరాలు ఆధారంగా సాగులో సూచనలు, సలహాలు ఇవ్వాలి. ఆ ప్రకారం సాగు చేసిన రైతులు ఏ మాత్రం నష్టపోరు. కొంత మంది ప్రమాణాలు పాటించకపోవడం వల్ల అన్ని కేంద్రాల వారికి చెడ్డపేరు వస్తుంది. అది ఎవరికి మంచిది కాదు. అందుకే మేము భీమవరం కేంద్రంగా సంఘం ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నాం.

- అమరనేని శ్రీనివాస్, ఆక్వా పరిశోధన కేంద్రం నిర్వాహకుడు, భీమవరం

స్వాతంత్ర్య స్ఫూర్తి... ప్రగతికి దీప్తి

(మొదటిపేజీ తరువాయి) సాధ్యమవుతుంది. చింతలపూడి ఎత్తిపోతల పనులు కూడా పట్టాలకెక్కాయి. ఈపనులు కూడా సంవత్సరకాలంలో పూర్తయితే మెట్టప్రాంత ప్రజలకు మెరుగైన జీవనాన్ని అందిచగలగడం కూడా పెద్ద విషయంకాదు.

* జిల్లాలో వరి అగ్రభాగంలో సాగవుతుండగా తర్వాత క్రమంలో ఇక్కడ ఆయిల్‌పామ్ సాగు విస్తరించింది. అనంతరం కాలంలో గడిచిన రెండు దశాబ్దాలుగా ఆక్వా రంగం ఇక్కడ వ్యవసాయ స్థితిగతులను పూర్తిగా మార్చివేసింది. ఇటు అన్ని వ్యవసాయ రంగాలు కలిపి సుమారు రూ.15 వేల కోట్ల ఆదాయం సమకూర్చే దిశగా ఇక్కడ వ్యవసాయ పరి'శ్రమ' ముందుకు వెళుతోంది.

జలరవాణా ముమ్మరం

రానున్న కాలంలో రవాణా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకోనున్నాయి. గోదావరి, కృష్ణా ఏలూరు కాలువ మీదుగా జలరవాణాకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాకినాడ నుంచి నిడదవోలు వరకు మొదటి దఫాలో కాలువను విస్తరించనున్నారు. జలరవాణా ప్రక్రియ పూర్తయితే రవాణా రంగం విస్తృతం కానుంది. జిల్లా నుంచి వ్యవసాయ, అనుబంధ రంగాల ఉత్పత్తులు, అలాగే ఇతర పారిశ్రామిక ఉత్పత్తులను తక్కువ ధరకే సుదూర ప్రాంతాలకు రవాణా చేయడానికి వీలు కలగనుంది.

పారిశ్రామిక అభివృద్ధి

జిల్లాలో పారిశ్రామిక ప్రగతి కూడా పట్టాలు ఎక్కింది. ఇప్పటికే రాజధానికి చేరువలో ఉన్న ఏలూరు సమీపంలోనూ, అటు రాజమండ్రి సమీపంలోని కొవ్వూరు, నిడదవోలు ప్రాంతాల్లోనూ, చేపల ఉత్పత్తుల పరంగానూ, ఆర్థికంగానూ ముందడుగులో ఉన్న భీమవరం, పరిసర ప్రాంతాల్లోనూ పరిశ్రమలు వృద్ధి చెందుతున్నాయి. ఏలూరు సమీపంలోని వట్లూరులో విమాన విడిభాగాల ఉత్పత్తి పరిశ్రమ, కొవ్వూరు ప్రాంతంలో పలు పరిశ్రమలు, భీమవరం ప్రాంతంలో చేపలమేత, ఇతర ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పడుతున్నాయి. రానున్న రెండేళ్లలో పారిశ్రామిక హబ్‌గా పశ్చిమను తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించడం విదితమే. ఇక చిన్న, మధ్యతరహా పరిశ్రమలు విరివిగా ఏర్పడుతూనే ఉన్నాయి. జిల్లాలో చేపల పరిశ్రమ బాగా అభివృద్ధి చెందుతోంది. రొయ్యల ఉత్పత్తిలోనూ జిల్లా అగ్రపథంలోనే పయనిస్తోంది. పరిశ్రమల స్థాపనకు వీలుగా జిల్లాలో 1700 ఎకరాల అటవీ భూములను మార్పిడి ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. తద్వారా చిన్నాచితకా 100నూతన పరిశ్రమలు కొత్తవి ఏర్పడటానికి ఆస్కారం ఏర్పడింది. 10వేల మందికి ఉపాధి కలగనుంది.

పర్యాటకం బాగు

పచ్చని పశ్చిమను పర్యాటకంగా కూడా అభివృద్ధి చేయడానికి జిల్లా అధికారులు కృషి చేస్తున్నారు. జిల్లా కేంద్రమైన ఏలూరును స్మార్ట్‌సిటీగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టారు. సీమెన్స్ సంస్థ రూ. 761 కోట్లతో అభివృద్ధి చేయాలని సంకల్పించింది. త్వరలో పనులు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి. గోదావరి తీరాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాల్లో మౌళిక వసతులు కల్పించడానికి జిల్లా పర్యాటకశాఖ కోట్లాది రూపాయలను వెచ్చించనుంది. కొల్లేరును అభివృద్ధి చేయడానికి రూ. 100 కోట్లతో ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. ఇక తమ్మిలేరు ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ఇక చిన్న తిరుపతిగా పిలుచుకునే ద్వారకాతిరుమలలోనూ అభివృద్ధికి టీటీడీ కృషి చేస్తోంది. ఇవేకాక జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పర్యాటక ప్రాజెక్టులను వేగవంతం చేయనున్నారు.

● ఇటీవల రూ. 110 కోట్లతో 11 రహదారులను నిర్మించేందుకు ప్రభుత్వానికి నిధులకోసం ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ ఇటీవల ప్రకటించారు. వీటిని సాధించేందుకు కలిసికట్టుగా కృషి చేస్తే నాణ్యతతో కూడిన రవాణా సౌకర్యాన్ని ప్రజలకు అందించేందుకు ఉపయోగం కలుగుతుంది.



విస్తరణలో ముందడుగు

(మొదటిపేజీ తరువాయి) వెంకట్రామన్నగూడెం (విశ్వవిద్యాలయం ప్రాంగణం)లో ఉన్నాయి. ఇందులో విజయనగరం జిల్లాలోని కళాశాల గతేడాది ప్రారంభించారు. ఈఏడాది కొత్తగా ప్రకాశం జిల్లా పెదలాటరపీలో ఏర్పాటు చేయనున్నారు. దీనికి సంబంధించి అన్ని మౌలికవసతులు సమకూర లేదు. ఈ కారణంగా కౌన్సెలింగు గుంటూరు జిల్లా లాం పరిశోధనా స్థానంలో నిర్వహించనున్నారు. వెంకట్రామన్న గూడెం కళాశాలలోనే తరగతులను ఇక్కడే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిల్లో అనేక రకాల కోర్సులు ఉన్నాయి. వీటితోపాటు నాలుగు పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయి.

కొత్తగా రెండు పరిశోధనాస్థానాలు

రాష్ట్రంలో ఈ విశ్వవిద్యాలయం పరిధిలో ప్రస్తుతం 17 పరిశోధనా స్థానాలు ఉన్నాయి. విశాఖపట్నం జిల్లా చింతపల్లి, తూర్పుగోదావరి జిల్లా పందిరిమామిడి, అంబాజీపేట, పెద్దాపురం, పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరు, వెంకట్రామన్నంలో రెండు, విజయరాయి, కృష్ణాలో నూజివీడు, గుంటూరులో లాం, బాపట్ల, ప్రకాశంలో దర్శి, చిత్తూరులో తిరుపతి, కడపలో అనంతరాజుపేట, కర్నూలులో మహానంది, అనంతపురం జిల్లాలో అనంతపురం, నెల్లూరు జిల్లా పెట్లూరులో ఈ పరిశోధనా స్థానాలు ఉన్నాయి. కొత్తగా విశాఖ జిల్లా అనకాపల్లి, చిత్తూరు జిల్లా మదనపల్లిలో వీటిని ఏర్పాటు చేయనున్నారు. వీటికి సంబంధించి స్థలం కేటాయింపు జరిగింది. దీనికి సంబంధించిన నిధుల కేటాయింపు, సిబ్బంది నియామకం జరగాల్సి ఉంది.

మరో రెండు కృషి విజ్ఞాన కేంద్రాలు

విశ్వవిద్యాలయం పరిధిలో రెండు కృషి విజ్ఞాన కేంద్రాలు ఉన్నాయి. విశ్వవిద్యాలయం ఆవరణలో ఒకటి, తూర్పుగోదావరి జిల్లా పందిరిమామిడిలో మరొకటి ఉన్నాయి. ఇప్పటికే వీటిద్వారా రైతులకు అనేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇవి కాకుండా మరో రెండు కేవీకేలు మంజూరయ్యాయి. ఒకటి కడప జిల్లాలోని వనిపెంటలో దీనిని ఏర్పాటు చేశారు. గతంలో ప్రభుత్వం ఉద్యాన విశ్వవిద్యాలయం కోసం 105 ఎకరాలు కేటాయించింది. ప్రస్తుతం కేవీకే ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ పరిశోధనాస్థానం చేయాలనే ప్రతిపాదన ఎప్పట్నుంచో ఉంది. ఇక రెండోది నెల్లూరు జిల్లాలోని పెరియవరంలో ఏర్పాటు చేశారు. పెట్లూరు పరిశోధనాస్థానానికి సంబంధించిన భూములు పెరియవరంలో ఉన్నాయి. దీనికి సంబంధించిన భవనాల్లో దీనిని ప్రారంభించారు. కేవీకేకు సంబంధించిన నిధులు మంజూరైతే కొత్తభవనాలు నిర్మించాల్సి ఉంది. ఈ రెండుచోట్ల తాత్కాలిక ప్రాతిపదికన శాస్త్రవేత్తలు, సిబ్బందిను నియమించారు.

రాష్ట్రవిభజనకు ముందు ఎక్కువే

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలో పరిశోధనాస్థానాలు, కళాశాలలు, కేవీకేలు ఎక్కువగానే ఉండేవి. విభజన తరవాత కొన్ని తెలంగాణ రాష్ట్రపరిధిలోకి వెళ్లిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు 27 పరిశోధనాస్థానాలు ఉండేవి. అందులో తెలంగాణ పరిధిలోకి 10, ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి 17 వచ్చాయి. కళాశాలలు నాలుగు ఉండేవి. రెండు ఆంధ్రప్రదేశ్, రెండు తెలంగాణకు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది నూతనంగా కళాశాల ఏర్పాటు చేశారు. మరోటి ఈ ఏడాది ఏర్పాటు చేస్తున్నారు. కేవీకేలు మూడు ఉండేవి అందులో రెండు ఏపీ పరిధిలోకి, 1 తెలంగాణ పరిధిలోకి వెళ్లాయి. ఆంధ్రప్రదేశ్‌లో మరో రెండు ప్రారంభం కావడంతో వాటి సంఖ్య నాలుగుకు పెరగనుంది.

కేవీకేలకు సమకూరిన వసతులు

కొత్తగా మంజూరైన కృషివిజ్ఞాన కేంద్రాలకు సరిపడా వసతులను తాత్కాలిక ప్రాతిపాదికన సమకూర్చాం. పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాల్సి ఉంది. పరిశోధనాస్థానాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉంది. కొత్త కళాశాలకు సంబంధించి ఈ నెల 16వ తేదీనుంచి కౌన్సెలింగు లాం పరిశోధనాస్థానంలో జరగనుంది. మౌలిక వసతులు ఏర్పాటయ్యే వరకు వెంకట్రామన్నగూడెం కళాశాలలో తరగతులు నిర్వహించనున్నాం.

-చిరంజీవిచౌదరి, ఉపకులపతి, ఉద్యాన విశ్వవిద్యాలయం, తాడేపల్లిగూడెం





ఉద్యమ కెరటం ఎగసిన నేల



గాంధీజీ బాట.. విజయ బావుటా

స్వాతంత్ర్య సమరంలో ఉప్పొంగిన పశ్చిమ



జాతీయోద్యమ స్ఫూర్తితో రగిలిన పోరాట కెరటం స్వాతంత్ర్యం వచ్చే వరకు కొనసాగింది పచ్చని పశ్చిమలో.. రవాణా సౌకర్యం లేని రోజుల్లో, సాంకేతికత అంటే తెలియని సమయంలోనే రహస్య సమావేశాలు ఏర్పాటు చేసి ఉద్యమంలో భాగంగా భవిష్యత్తు కార్యాచరణతో బ్రిటీష్ అధికారులకు ముచ్చెమటలు పట్టించారు. ఇందులో పురుషులతో పాటు మహిళలు ఉన్నారు.

భీమవరం పట్టణం, భీమవరం అర్బన్, నిడదవోలు - న్యూస్‌టుడే

వందేమాతరం ఉద్యమ స్ఫూర్తిని ఆంధ్రప్రదేశ్ యువకుల్లో రగిలించేందుకు 1907 ఏప్రిల్ 19న బిపిన్‌చంద్రపాల్ పర్యటన చేపట్టారు. అప్పటి రాజమండ్రి నుంచి బయల్దేరి కోస్తాలో పర్యటించి 24న భీమవరం చేరుకున్నారు. ఆయన వెంట కృష్ణాపత్రిక సంపాదకుడు ముట్నూరి కృష్ణారావు, బోడి నారాయణరావు ఉన్నారు. భీమవరంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. అనంతరం పాలకోడేరు మండలం గరగపర్రులో పాలకోడేటి సుబ్బారావు ఇంట్లో బస చేశారు. భీమవరం తాలూకాలో వందే మాతరం ఉద్యమం రగిలించిన ఘనత బిపిన్‌చంద్రపాల్‌కే దక్కుతుంది.

ఉద్యమంలో శిక్ష

1907లో రాజమండ్రిలో గాడిచర్ల హరి సర్వోత్తమరావు నాయకత్వంలో వందేమాతరం ఉద్యమం చేపట్టడంతో, ఆర్ట్స్ కళాశాల నాటి ప్రధానాచార్యుడు మార్క్‌హంటర్ 138 మంది విద్యార్థులను సస్పెండ్ చేశారు. వారిలో మన జిల్లాకు చెందిన 23 మంది ఉన్నారు. వారిలో భీమవరం పట్టణానికి చెందిన జోస్యుల రామకృష్ణయ్య, పంగిడిపల్లి వెంకట నరసింహం, వీరవాసరానికి చెందిన కేశవరపు కామ రాజు ఉన్నారు.

కృష్ణా మండల సభ

వందేమాతరం ఉద్యమం ముమ్మరంగా జరుగుతున్న రోజుల్లోనే 1909లో కృష్ణా మండల సభ పేరుతో భీమవరంలో మహాసభ నిర్వహించారు. తెల్లదొరలకు పన్నులు కట్టకూడదని సమావేశంలోనే నిర్ణయించారు. ఇందుకు నాటి కోపల్లె కరణం కాళ్లకూరి నరసింహం పంతులు ప్రముఖ పాత్ర వహించారు. ముగింపు సభకు ప్రముఖ సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు అధ్యక్షత వహించి జాతీయవాదాన్ని వివరించారు. మూడ్రోజులు జరిగిన ఈ సభలు ప్రజల్లో నూతనోత్తేజాన్ని కలిగించాయి.



జిల్లా పర్యటనలో భాగంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న గాంధీ

గర్జించిన పాలకొల్లు : క్విట్ ఇండియా ఉద్యమంలో పాలకొల్లు పట్టణం గర్జించింది. బ్రిటీష్ వారు దేశం వదిలివెళ్లాలంటూ అప్పటి పురపాలక సంఘ ఛైర్మన్ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, వైస్ ఛైర్మన్ కలగ గన్నేశ్వరరావుతో కూడిన 16 మంది పాలకవర్గం తీర్మానం చేసింది. 1942 ఆగస్టు 14న విద్యాసంస్థలను మూసివేసి ఉద్యమంలోకి దిగడంతో బ్రిటీష్ ప్రభుత్వం కౌన్సిల్‌ను రద్దుచేసి ప్రత్యేకాధికారిని నియమించింది. 17న పురపాలక కార్యాలయం ఎదుట బహిరంగ సభ నిర్వహించగా దాట్ల సీతారామరాజు చేసిన ప్రసంగంతో పాలకొల్లు వాసులు సమష్టిగా ఉద్యమంలో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు.

బాపూజీకి ఘన స్వాగతం గాంధీ 1921 ఏప్రిల్ 3న ఏలూరు వస్తున్నారని తెలియడంతో అప్పట్లోనే సుమారు 50 వేల మంది ఆయనకు ఘన స్వాగతం పలికారంటే ఉద్యమం ఏవిధంగా ముందుకు సాగుతుందో అర్థం చేసుకోవచ్చు. మోతే గంగరాజు, సోమంచి సీతారామయ్య, వల్లూరి రామారావు పంతులు, ఎర్రమిల్లి మంగయ్య, వారణాశి రామమూర్తి, బడేటి వెంకట్రామయ్య నాయుడు తదితరులు మహాత్ముడికి స్వాగతం పలికారు. ఏలూరు టౌన్ హాలులో 20 వేల మంది స్త్రీలు హాజరైన సభలో గాంధీజీ ప్రసంగించిన అనంతరం బాలగంగాధరతిలక్ తైలవర్ణ చిత్రాన్ని టౌన్‌హాలులో ఆవిష్కరించారు. అదే సమయంలో మార్కండేయస్వామి ఆలయంలో బాలలకు బాపూజీ దంపతులు అక్షరాభ్యాసం చేయించారు.

రెండో బార్డోలి భీమవరం పన్నుల నిరాకరణోద్యమంలో చురుగ్గా పాల్గొన్న వారిలో పశ్చిమవాసులే అధికం. అందులో భీమవరం ప్రాంతానికి చెందిన వారు ముందుగా పాల్గొనటంతో ఈ పట్టణాన్ని రెండో బార్డోలిగా గాంధీ అభివర్ణించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో రహస్య సమావేశాలకు భీమవరం వేదిక. అందరూ ఒకచోటికి చేరుకుని ఉద్యమం ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలో ప్రణాళిక వేసేవారు.

కోమల విలాస్.. ఉద్యమంలో పాల్గొన్న వారికి భోజన ఏర్పాట్లు భీమవరం ఒకటో పట్టణ పరిధి కర్ణాలసత్రంలోని కోమల విలాస్ యజమాని ఆకెళ్ల పార్థసారథి చేసేవారు. క్విట్‌ఇండియా ఉద్యమ సమయంలో గునుపూడికి చెందిన కోటమర్తి కనకమ్మ బ్రిటీష్ వారిని అడ్డుకుని తొడకొట్టిన వీర వనితగా పేరొందారు.

తుపాకీ గుళ్లకు ఎదురొడ్డి



భీమవరంలోని క్విట్ ఇండియా స్తూపం

1942 ఆగస్టు 17న భీమవరం తాలూకాఫీసు ప్రాంగణం క్విట్ ఇండియా సమావేశానికి వేదిక అయ్యింది. ఉద్యమ నాయకులు భూపతిరాజు సుబ్బతాతరాజు, అప్పటి కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గొట్టుముక్కల రామచంద్రరాజు, కాంగ్రెస్ అధ్యక్షుడు గోకరాజు శ్రీరామరాజు ఆధ్వర్యంలో ఉద్యమం ఉగ్రరూపం దాల్చింది. ఉద్యమకారులు రాళ్లు రువ్వడంతో పోలీసులు అదుపు చేసేందుకు కాల్పులు జరపగా భీమవరం మండలం చినఅమిరానికి చెందిన బలరామరాజు అనే యువకుడు అమరుడయ్యాడు. ★ భూపతిరాజు బంగారమ్మ, దండు నారాయణరాజు, కాంగ్రెస్ సుబ్బన్న, చెరుకువాడ సుబ్బారావు, మంబు, దండ వెంకట్రాజు, పస్తుల సాగరం వంటివారు ముందుండేవారు. ★ సప్త ఋషులుగా పేరొందిన అడవి బాపిరాజు, సత్యవోలు సుబ్రహ్మణ్యం, వేమూరి హనుమంతరావు, తనికెళ్ల చలపతి, డాక్టర్ పాలకోడేటి సత్యనారాయణశర్మ, ముష్టి సుబ్రహ్మణ్యం, తటవర్తి కృష్ణమూర్తి ఉద్యమంలో పాల్గొని అహర్నిశలు పోరాడారు. ★ ఉద్యమం సమయంలో బ్రిటీష్ వారి తూటాలకు ఎదురొడ్డి నిలబడిన గొట్టుముక్కల బలరామరాజు, వేగేశ్న నారాయణరాజు, ఉద్దరాజు వెంకట్రాజు, ముంతా బ్రహ్మం నేలకొరిగారు. వారి జ్ఞాపకార్థం 1992లో భీమవరంలో మాజీ శాసనసభ్యులు గొట్టుముక్కల రామచంద్రరాజు, కలిదిండి విజయనరసింహరాజుల పర్యవేక్షణలో చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి ఆధ్వర్యంలో ఒక కమిటీ ఏర్పడి క్విట్‌ఇండియా స్మారక స్థూపాన్ని నిర్మించింది.

స్వేచ్ఛా భారతి

స్వాతంత్ర్యమే లక్ష్యంగా
తంత్రాలు నడిపిన త్యాగధనులు
త్ర్యంబకుని ఆశీస్సులతో
దివ్యచక్షువులై
నోరెత్తి, హోరెత్తి
త్సరువు చేపట్టి, ఉద్యమాల
వర్మితులై, వంటెముకై
శుభాంగి, శుభప్రదాయిని
భారతి స్వేచ్ఛా
కాంక్ష సాధనకై
క్షపాచర సంహారం చేయగా
లులితమైనది భరతఖండం

- వేమూరి శ్రీనివాస్
గణిత శాస్త్ర సహాయ ఆచార్యులు
శ్రీ వాసవి ఇంజినీరింగ్ కళాశాల
తాడేపల్లిగూడెం



ఆనంద నికేతనం..
గాంధీతో అనుబంధం

నిడదవోలు, న్యూస్‌టుడే

నవ సమాజాన్ని నిర్మించాలని, కులమత అడ్డుగోడలను తొలగించాలనే భావనతో స్వాతంత్ర్య సముపార్జనతో పాటు అంటరానితనం నిర్మూలనకు గాంధీజీ సమాన ప్రాధాన్యమిచ్చారు. ఆ లక్ష్యంతో ఏర్పడిందే చాగల్లు మండలం మల్లవరం ఆనంద నికేతన్ గాంధీ గ్రామ సేవా కేంద్రం. గాంధీజీ నిర్మాణ కార్యక్రమాలను అనుసరించడానికి కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ఆశ్రమ నిర్మాణం చేశారు. తల్లాప్రగడ నర్సింహాశర్మ, ప్రకాశరాయుడు ఆశ్రమ నిర్వహణకు తోడ్పడి నిమ్నజాతి పిల్లలను ఆశ్రమంలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పారు.

చాగల్లు మండలం మల్లవరం ఆనందనికేతన్‌తో గాంధీకి అనుబంధం ఉంది. ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా గాంధీ 1929 ఏప్రిల్ 27న జిల్లాలో పర్యటించారు. ఆ సందర్భంగా ఆయన మల్లవరం ఆశ్రమానికి వచ్చారు. ఆశ్రమవాసులు, బాలురు గాంధీజీకి స్వాగతం పలికి పాటలు పాడి దండలు వేశారు. గాంధీ ఆశ్రమం ముందు పిల్లల మధ్య కూర్చొని ప్రార్థనలు, ప్రవచనాలు చేశారు. చాగల్లు రైల్వేస్టేషన్ మాస్టర్ కొన్ని పండ్లను గాంధీకి అందించగా.. వాటిని ఆశ్రమ బాలలకు పంచి పెట్టారు. స్వాతంత్ర్యం అనంతరం ఆశ్రమ నిర్వహణను చర్ల గణపతిశాస్త్రి చేపట్టారు. ఆశ్రమానికి కొంత కాలం పాటు నిర్వహించారు. అనంతరం ఆశ్రమ స్థలాన్ని గాంధీ స్మారకనిధికి అప్పగించారు.



చాగల్లులో నిర్మించిన ఆనంద నికేతన్ భవనం



నిడదవోలు చర్ల సుశీలా వృద్ధాశ్రమాన్ని సందర్శించిన గాంధీ మనుమరాలు ఉషాగోఖాని

వృద్ధులు, వికలాంగులకు ఆశ్రయం..

ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి ఆధ్వర్యంలో గాంధీ విగ్రహాన్ని ఆశ్రమ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. నిడదవోలుకు చెందిన కస్తూరిబా మహిళా సమాజం నిర్వాహకులు చర్ల విదులకుమారి, చర్ల మృదులకుమారిలు సేవా కార్యక్రమాల నిర్వహణకు ఆశ్రమ స్థలాన్ని అప్పగించారు. ఆశ్రమంలో 20 గదులతో రెండు భవనాలను దాతల సహకారంతో నిర్మించారు. వృద్ధులకు, వికలాంగులకు, అనాథలకు ఆశ్రమంలో ఆశ్రయం కల్పించారు. ప్రస్తుతం 40 నుంచి 50 మంది వరకు వృద్ధులతో పాటు వికలాంగులు ఆశ్రయం పొందుతున్నారు.

యువత శాంతి విధానాలను ఆచరించాలి



యువత ఆడంబరాలకు అతీతంగా శాంతి విధానాలను ఆచరిస్తే గాంధీ కోరుకున్న సమసమాజం, నవ భారత నిర్మాణం జరుగుతుంది. సమానత్వాన్ని మానవత్వాన్ని ఆచరణలో చేపట్టిన వ్యక్తి గాంధీజీ. దీనిని యువత మార్గదర్శకంగా తీసుకోవాలి. గాంధీ ఆశయాలను, సిద్ధాంతాలను ప్రచారం చేయడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి.

- ఇందుకూరి ప్రసాదరాజు, సర్వోదయమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి

గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేస్తున్నాం



మా తండ్రి చర్ల గణపతిశాస్త్రి స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీతో అనుబంధం ఉంది. నేటి యువత గాంధీ సిద్ధాంతాలను, విధానాలను విడనాడారు. వాటిపై ఆసక్తి కల్గించే విధంగా పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. - చర్ల విదుల కుమారి, మృదులకుమారిలు, చర్ల సుశీలా వృద్ధాశ్రమం నిర్వాహకులు



టంగుటూరి ప్రకాశంతో నాటి సమరయోధులు

నాటి పోలీసు ఠాణా..
నేడు విద్యాలయం

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే:

తెల్లదొరల పాలనలో నేరం చేసిన వారిని బంధించి శిక్షించేందుకు వినియోగించిన పోలీసు ఠాణా నేడు విద్యాలయంగా వెలుగొందుతోంది. బుట్టాయగూడెంలో అప్పటి బ్రిటీషు దొరలు వాడిన జైలు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత పాఠశాలగా మారింది. మన్యం, ఇతర ప్రాంతాల నుంచి నేరస్తులను ఇక్కడకు తీసుకొచ్చి బంధించేవారు. నేరస్థాయిని బట్టి ఇక్కడ శిక్షలను కూడా విధించేవారని పూర్వీకులు చెబుతున్నారు. బ్రిటీషు అధికారులు రెండు దశాబ్దాల పాటు ఇక్కడ పోలీసు ఠాణాను నిర్వహించారు. నేరస్థులను ఇక్కడికి తీసుకొచ్చిన తర్వాత ఉరిశిక్ష పడిన వారికి బుట్టాయగూడెం శివారున తూర్పు ప్రదేశంలో జోడి తాట్టిచెట్ల వద్ద ఉరి తీసేవారట. ఈ తాట్టిచెట్లను ఉరి కొయ్యలు అని పిలిచేవారు. అనేక మందిని ఇక్కడ ఉరి తీసినట్లు పెద్దలు చెబుతారు. స్వాతంత్ర్యం అనంతరం 1949లో గ్రామంలోని పాఠశాలను ఈ ఠాణాలోకి మార్చారు. అప్పటి వరకూ ఈ పాఠశాలను కొత్తపేట ప్రారంభ వీధిలో ఒక తాటాకు పాకలో నిర్వహించేవారు. బ్రిటీషు కాలంలోనే 1907 సెప్టెంబరులో కాకినాడ పాఠశాలల ప్రాంతీయ సంయుక్త సంచాలకుడు ప్రాథమిక పాఠశాలకు గుర్తింపును ఇచ్చారట. అప్పట్లో కొయ్యలగూడెం ఉమ్మడి అభివృద్ధి (సీడీ) విభాగంలో కొనసాగింది. తర్వాత కొంత కాలం పాటు గిరిజన సంక్షేమశాఖ పాఠశాలగా కొనసాగింది. తరువాత తిరిగి పంచాయతీ సమితిలోకి విలీనం చేశారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు కాలంలో మండలాల వ్యవస్థ ఏర్పడ్డాక 1987లో మండల పరిషత్తు పాఠశాలగా మారింది. 2001 జూన్‌లో ప్రాథమికోన్నత పాఠశాలగా వర్గోన్నతి చెందింది. 2008 జూన్‌లో సక్సెస్ పథకం అమలు పేరుతో తిరిగి ప్రాథమిక పాఠశాలగా అయ్యింది. ఇప్పటి వరకూ ఈ పాఠశాల సుమారు 7 వేల మందిని విద్యావంతులుగా తీర్చిదిద్దింది.



బ్రిటీష్ కాలంలో పోలీసు ఠాణాగా వినియోగించిన బుట్టాయగూడెం మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల

మహాత్ముని అడుగుజాడల్లో...



రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఖైదీలతో డాక్టర వెంకటేశ్వరరావు (దాచినచిత్రం)

☛ ఖైదీలు అయ్యారు... బాపూజీ శిష్యులు
☛ ప్రభవిస్తున్న గాంధీ అధ్యయన కేంద్రం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే

యుగానికి ఒకడు పుడతారు.. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు. శాంతి మంత్రంతో తెల్ల వారిని తరిమికొట్టిన బాపు అలాంటి వారే. అశాంతితో అతలాకుతలం అవుతున్న నేటి సమాజానికి సరిగ్గా గాంధీ సిద్ధాంతాలను ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనిని గుర్తించే యూజీసీ (యూనియన్ గ్రాంట్స్ కమిషన్) జాతీయస్థాయిలో 78 విశ్వవిద్యాలయాల్లో గాంధీ అధ్యయన కేంద్రాలను నడుపుతోంది. గాంధీ సిద్ధాంతాలను నేటి సమాజానికి ముఖ్యంగా యువతకు చేరువ చేయడమే లక్ష్యంగా ఇవి పని చేస్తున్నాయి. యూజీసీ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్న ఉభయగోదావరి జిల్లాల్లో ఏకైక గాంధీ అధ్యయన కేంద్రం నరసాపురం శ్రీవైఎన్ కళాశాలలో ఉంది.



జిల్లాలో గాంధీజీ పర్యటన

ఆవిర్భావం ఇలా.. 2006లో యూజీసీ సౌజన్యంతో శ్రీవైఎన్ కళాశాలలో గాంధీ అధ్యయన కేంద్రం కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు కృషితో ఆవిర్భవించింది. పశ్చిమగాంధీ చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కులపతి ఆచార్య వి.బాలమోహన్‌దాస్ ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. అధ్యయన కేంద్రం డైరెక్టర్‌గా డాక్టర్ దిరిశాల వెంకటేశ్వరరావు నాటి నుంచి నేటివరకు గాంధీ సిద్ధాంతాల వ్యాప్తి దిశగా చేస్తున్న అవిశ్రాంత కృషితో ముందుకు సాగుతోంది.

ఖైదీలకు సైతం.. గాంధీతత్వంపై విద్యార్థులకే కాకుండా శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు అవగాహన కల్పించేందుకు నరసాపురం గాంధీ అధ్యయన కేంద్రం 2007 నుంచి కృషి చేస్తోంది. ఎక్కడా లేని విధంగా కారాగారంలో ఖైదీలకు గాంధీ తత్వంపై ధ్రువపత్రం కోర్సు చేసే అవకాశం కల్పించారు. మూడు నెలలు సాగే ఈ కోర్సు పూర్తి చేసిన ఖైదీలకు వారి శిక్షాకాలంలో 15 రోజులు తగ్గించేలా జైళ్ల శాఖ అధికారులు వెసులుబాటు కల్పించారు. ఇప్పటివరకు రాజమహేంద్రవరం, నెల్లూరు కేంద్ర కారాగారాల్లో ఏడు పర్యాయాలు కోర్సును నిర్వహించారు. ఐదు బ్యాచ్‌లు మగ ఖైదీలకు, రెండు బ్యాచ్‌లు మహిళా ఖైదీలకు కేటాయించారు. మొత్తం 500 మంది ఖైదీలు ఈ కోర్సు పూర్తి చేసి శిక్షాకాలంలో మినహాయింపు పొందారు.

గాంధీ సిద్ధాంతాలు ప్రతి ఒక్కరికి అవసరం



ప్రస్తుత సామాజిక స్థితిగతులు, జీవన విధానంలో తీవ్రమైన ఒత్తిడి, హింసాధోరణి కనిపిస్తోంది. అత్యధిక శాతం మంది ఆలోచనా విధానంలో స్వార్థం చోటు చేసుకుంటోంది. మానవ సంబంధాల్లో విలువలు తగ్గిపోతున్నాయి. ఈనేపథ్యంలో గాంధీ సిద్ధాంతాలను అధ్యయనం చేయడం ప్రతి ఒక్కరూ చేయాల్సిన పని. మా వంతుగా పాఠశాలలు, కళాశాలల్లో గాంధీ సిద్ధాంతాల ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నాం. ప్రభుత్వం నుంచి కూడా సహకారం లభిస్తే మరింత అభివృద్ధి చేస్తాం. భవిష్యత్తు తరాలకు గాంధీ ఆలోచనలను అందిస్తాం. - డాక్టర్ దిరిశాల వెంకటేశ్వరరావు, డైరెక్టర్, గాంధీ అధ్యయన కేంద్రం, నరసాపురం శ్రీవైఎన్ కళాశాల

నాలో మార్పు వచ్చింది

క్షణికావేశంలో చేసిన నేరానికి జీవితఖైదు అనుభవిస్తుండగా గాంధీ సిద్ధాంతాలను అధ్యయనం చేసే అవకాశం దక్కింది. ఆ కోర్సు ప్రభావంతో నాలో చాలా మార్పు వచ్చింది. ఆలోచన విధానం మెరుగుపడింది. శాంతియుతంగా జీవించడంలో ఉన్న సౌఖ్యం తెలిసింది. జైలు శిక్ష పూర్తయి బయటకు వచ్చిన తర్వాత నేను సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా శాంతిమార్గంలో జీవించాలని నిశ్చయించుకున్నాను.

- తిరుపతయ్య, యావజ్జీవఖైదీ, రాజమహేంద్రవరం



గాంధేయం.. సదా అనుసరణీయం
అది విశ్వశాంతికి నిలయం!
మైత్రి ధరించిన ధరిత్రి..
ఒంటరి నారి నడిచిన అర్ధరాత్రి..
గాంధేయం.. కడు కమనీయం!
పచ్చనోటుపై ఉంచిన
బొమ్మకాదు బాపు..
నాటి బానిస సంకెళ్లను తెంచిన
మేలుకొలుపు!
స్వచ్ఛభారత్ చిహ్నబింబంకాదు
ఆ రూపు..
స్వేచ్ఛభారతావనికి
ఆయనే కంటిచూపు!
చిన్నారులూ..
ఈ బోసినవ్వుల తాత..
భారత బ్రహ్మగా మార్చెను
మన తలరాత!
అహింసతో మాన్పుతుంటే
సమాజ గాయం..
అంటరానితనం
అంతర్ కలహం మటుమాయం!
గాంధేయం.. ఆలపిస్తే గేయం..
ఆచరిస్తే సమసమాజ
స్థాపన ఖాయం!


న్యూస్‌టుడే
యలమంచిలి

భారత స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో పశ్చిమ గోదావరికి చెందిన సమరయోధుల పాత్ర చిరస్మరణీయమైనది. వందేమాతరం, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో జిల్లా వాసులు ఎంతో స్పందించి పాల్గొన్నారు. మహాత్మాగాంధీ పిలుపు మేరకు వివిధ సందర్భాల్లో బ్రిటిష్ వారి పాలనను ఎదిరించి మాతృదేశ దాస్య విముక్తికి జైలుకెళ్లిన మహనీయులకు జిల్లా నెలవుగా మారింది.

ఎందరో సమరయోధులు

న్యూస్‌టుడే
పెనుగొండ

స్వాతంత్ర్య పోరాటంలో పలువురు సతీసమేతంగా పాల్గొన్నారు. జైలు జీవితం గడిపారు. వారిలో ★ సత్తిరాజు రామమూర్తి, మంగమ్మ(ఏలూరు) ★ముడుంబ నర్సింహాచార్యులు, వెంకటమ్మ (ఏలూరు). ★ముడుంబ దొడ్డయాచార్యులు, లక్ష్మీదేవి (ఏలూరు). ★ కొటికలపూడి ఆంజనేయులు, సరస్వతి (పూళ్ల). ★అల్లూరి సత్యనారాయణ రాజు, అన్నపూర్ణ (జున్నూరు). ★ కొవ్వలి గోపాలరావు, కనకమ్మ (తణుకు). ★ గోకరాజు సూర్యనారాయణరాజు, వెంకాయమ్మ (భీమవరం). ★ పసల కృష్ణమూర్తి, అంజలక్ష్మి (పడమర విప్పర్రు). ★ జవ్వాజి అప్పారావు గుప్త, రాజరత్నమ్మ (ఏలూరు). ★ డాక్టర్ మూల్పూరు రంగయ్య, చుక్కమ్మ (పెదపాడు). ★తల్లాప్రగడ నరసింహ శర్మ, విశ్వసుందరమ్మ (చాగల్లు). ★ తల్లాప్రగడ నాగరాజు, సుబ్బలక్ష్మి (తణుకు). ★దేగల సూర్యనారాయణ, వెంకటరత్నమ్మ (పెనుగొండ). ★మంతెన సూర్యనారాయణరాజు, నరసమ్మ (సత్యవాడ). ★గుజ్జు వెంకట్రావు, నాగరత్నమ్మ, (నిడదవోలు). ★ ఉద్దరాజు రామరాజు(రాము), మాణిక్యాంబ (వాలమర్రు) ఉన్నారు.



జిల్లా స్వాతంత్ర్యోద్యమ చరిత్ర పుస్తకం

దేశచరిత్రలో అపూర్వ ఘట్టం స్వాతంత్ర్యోద్యమంలో ఒకే కుటుంబానికి చెందిన ఎనిమిది మంది పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. ఏలూరు ముడుంబ నరసింహాచార్యులు కుటుంబం నుంచి 8 మంది జైలుకు వెళ్లారు. శ్రీ నరసింహాచార్యులు, వారి సతీమణి వెంకటమ్మ, పెద్దకుమారుడు దొడ్డయాచార్యులు వారి సతీమణి స్వరాజ్యలక్ష్మి, రెండో కుమారుడు చిన నరసింహాచార్యులు మూడో కుమారుడు వెంకటాచార్యులు, జైలుకు వెళ్లారు. వెంకటమ్మ జైలుకెళ్లినప్పుడు ఆమెతో 6 నెలల కుమారుడు భారతపతాకాచార్యులు జైలు శిక్షననుభవించాడు. రెండో పర్యాయం ఆమె జైలుకెళ్లినప్పుడు 1932లో కన్ననూరు సెంట్రలు జైలులో పార్థసారథి అనే శిశువును ప్రసవించింది. పెనుగొండ గ్రామవాసులు మల్లంపల్లి సుబ్బారావు, దేగల సూర్యనారాయణ, దేగల వెంకటరత్నమ్మ, నల్లాకుల వీరరాఘవులు, మేడపాటి గుర్రెడ్డి, దగ్గుపాటి సీతారామయ్యలు పోరాటంలో పాల్గొని జైలు శిక్ష అనుభవించి పెనుగొండకు పేరు ప్రఖ్యాతులు తెచ్చారు.

★ ప్రముఖ పాత్రికేయులు, స్వాతంత్ర్య సమరయోధుడు గుండుగొలను వాస్తవ్యుడు మంగళంపల్లి చంద్రశేఖర్ పశ్చిమ గోదావరి జిల్లా స్వాతంత్ర్యోద్యమ చరిత్ర గ్రంథాన్ని రచయించగా, పెనుగొండ వాసి ఎం.ఆర్.వి. సత్యనారాయణమూర్తి రమ్యసాహితీ సమితి పక్షాన ప్రచురించారు. మహాత్మాగాంధీ జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు జిల్లా వాసులు స్వరాజ్య నిధికి ఎంతో బంగారం, ధనం ఇచ్చి దేశభక్తిని చాటుకున్నారు.

పల్లె గడ్డపై

1929లో గాంధీజీ యలమంచిలి మండలం మట్లపాలెం వచ్చారు. ఆచార్య వినోభాబావే, పటేల్, కస్తూరిబా వంటి ప్రముఖులు ఆయన వెంట ఉన్నారు. లక్ష్మీపాలెంలో గోదావరి నీరు తెచ్చి ఉప్పు సత్యాగ్రహం, విదేశీ వస్త్ర బహిష్కరణ చేపట్టారు. 1929 ఏప్రిల్ 23న గాంధీ ఖద్దరు యాత్రలో భాగంగా పశ్చిమకు చేరుకోగానే నాటి జిల్లా బోర్డు అధ్యక్షుడు పెన్మెత్స పెద్దిరాజు స్వాగతం పలికారు. పెరికీడు, వసంతవాడ, కొక్కిరపాడు, నాయుడుగూడెం మీదుగా ఏలూరు చేరుకోగానే గారపాటి సాంబయ్య కుమార్తె యలమంచిలి సత్యవతమ్మ తన వంద కాసుల బంగారు ఆభరణాలు బాపూజీకి సమర్పించారు. 1933 హరిజన యాత్రలో భాగంగా డిసెంబరు 27న మరోసారి బాపూజీ జిల్లాకు వచ్చారు.



గుంటూరులో గాంధీ టోపి సత్యాగ్రహంలో పాల్గొన్న పశ్చిమ గోదావరి జిల్లా సమరయోధులు (దాచిన చిత్రం)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!



బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో 1857 సిపాయీల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయీల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్



స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.

హాయ్! బుజ్జీ!!

ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు
- గాంధీజీ

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు

నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

- పీవీ రమణకుమార్, చిలకలూరి పేట

బాజీ రౌత్ కథ విన్నారా?



అతనెవరా? చిన్నవయసులోనే ప్రాణాలను సైతం లెక్కచేయక బ్రిటిష్ వాళ్లను ఎదిరించాడు. స్వాతంత్ర్యం కోసం అతను చేసిన త్యాగానికిగానూ తన పేరుతో పురస్కారాలూ ఇస్తున్నారు. ఇంకా బోలెడు కబుర్లున్నాయ్...

బాలభారతం ఆగస్టు సంచికలో
bb@ramojifoundation.org
Cell: 80085 51844

చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?
- కృష్ణవేణి, విశాఖపట్నం


ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

GET GO


బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.



జవాబులు: బొమ్మల్లో ఏముంది:1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn దాగిన సందేశం: INDEPENDENCE DAY చిలిపిప్రశ్న: కలిపి రాసినప్పుడు! ఏమిటిది: Get up and go

బాపూ నువ్వేరావాలి.. నీ సాయం మళ్లీ కావాలి!



పాలకొల్లు సాంస్కృతిక, న్యూస్‌టుడే

తరాలు మారినా తరగని స్ఫూర్తి.. యావత్తు భారతావనికి ఎనలేని కీర్తి సాధించిన ఘనత మహాత్మునిది. అవమానాలు పొందిన చోటే సన్మానాలు పొందిన ధీరుడాయన. సత్యాన్ని మించినది జగతిన లేదని చాటిచెప్పాడు. సహనం ఒడ్డున నిలిచి అహింస అనే ఆయుధంతో తెల్లవారి పాలనకు తెర దించాడు. విశ్వశాంతి దూత.. స్ఫూర్తి ప్రదాత.. పిల్లలంతా గాంధీతాత అని పిలుచుకునే మహాత్మగాంధీ బాట అందరికీ అనుసరణీయమే. నేడు సమాజంలో కోరలు చాచుతున్న హింస, అసత్యం, అధికార దుర్వినియోగం, చెడువ్యసనాలు, కులమత భేదాలు, విదేశీ వస్త్రాల మోజు నుంచి బయటపడి యువత నుంచి పెద్దల వరకు సన్మార్గంలో పయనించాలంటే బాపూ చూపిన బాటను అనుసరించాల్సిందే. నేడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో చోటుచేసుకుంటున్న వివిధ పరిణామాలు.. గాంధీజీ సూత్రాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

రక్త చరిత..



జిల్లాలో ఇటీవల కాలంలో హింస పేట్రేగిపోతోంది. జిల్లాకేంద్రంలోనే వరుస హత్యలు బెంబేలెత్తించాయి. జిల్లాకు చెందిన ఒక ప్రజా ప్రతినిధిని సైతం అంతమొందించడానికి కొందరు పన్నాగం పన్నిన ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. ఇటీవల కాలంలో వివాహేతర సంబంధానికి అడ్డుపడుతున్నారనే నెపంతో ఇద్దరు పసిపిల్లలను కాలువలోకి నెట్టి హత్యచేసిన ఉదంతం జిల్లాలో చోటుచేసుకుంది. జిల్లాలో గత ఏడాది మొత్తం 7,747 కేసులు నమోదవ్వగా ఈ ఏడాది ఇప్పటికే ఆ సంఖ్యను అధిగమించి 7,773 కేసులు నమోదయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. హింసను అహింస అనే ఆయుధంతో గెలిచిన సమరయోధుడు గాంధీజీ. క్రమశిక్షణ, స్త్రీ వ్యామోహం, స్వార్థ రాజకీయాలకు అతీతంగా ఉండే మహాత్ముడు తీరును తెలుసుకుంటే ఇటువంటి విష సంస్కృతి నుంచి బయటపడవచ్చు.

మితిమీరుతున్న అసహనం

ఇటీవల కాలంలో అసహనంతోనూ నిరాశ నిస్పృహలతోను బలవన్మరణాలకు పాల్పడేవారు అధికమవుతున్నారు. వీరిలో 75శాతం యువతరమే ఉండడం ఆందోళనకరం. ప్రతీ 15 క్షణాలకు ఒకరు ఈ తరహాలో బలవన్మరణాలకు పాల్పడుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. సరైన మార్కులు రాలేదని కొందరు.. తల్లిదండ్రులు మందలించారని మరికొందరు జిల్లాలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. జంగారెడ్డిగూడెంకు చెందిన యువకుడొకరు సరిగా పనికి వెళ్లడంలేదని తల్లిదండ్రులు మందలించారనే నెపంతో గత ఆదివారం పెట్రోల్ పోసుకుని సజీవదహానానికి ఒడిగట్టిన సంగతి విదితమే. గాంధీచెప్పిన సూత్రాల్లో సహనం అతిముఖ్యమైనది. ఆంగ్లేయుల కబంధ హస్తాల్లో భారతీయులు బందీగా ఉన్నప్పుడు నిరాశకు లోనవ్వకుండా సహనంతో స్వాతంత్ర్యాన్ని సాధించిన ఖ్యాతిమనది. అటువంటిది చిన్నచిన్న సమస్యలను సహనంతో అధిగమించలేమా అనేది నేటితరం ఆలోచించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. క్షణాకావేశాన్ని పంటి బిగువన అణచిపెట్టి ఒక్కక్షణం మనసుపెడితే అందమైన జీవితం అందరికీ సొంతమవుతుంది.


అపరాధం.. కులమత భేదం

సర్వజనహితం తన మతమని అంటరానితనం అంతః కలహాలు రూపుమాపడమే తన సిద్ధాంతమని గాంధీజీ చెప్పారు. జిల్లాలో ఇటీవల కులమత బేధాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనమైన గరగపర్రు సంఘటనే దీనికి ఉదాహరణ. అంతా ఒక్కటై సామరస్యపూర్వకంగా సమస్యను పరిష్కరించుకుంటే ప్రగతిబాటలో పయనించవచ్చు అనేది చాలా సందర్భాల్లో నిరూపితమైనా ఇంకా కొన్నిచోట్ల అనాగరికత వీడడం లేదు. అన్నివర్గాలు ఏకతాటిపై నిలిచినప్పుడే బాపూజి కలలుగన్న స్వరాజ్యస్థాపన సాధ్యమవుతుందనే విషయాన్ని నేటి తరంలో ప్రతిఒక్కరూ గమనించి ఆ దిశగా అడుగులేయాల్సి ఉంది.




స్వ దేశీసూత్రం

చరఖా యంత్రం చూపించి స్వదేశీ సూత్రం నేర్పించి నూలుపోగుతో మదపుటేనుగులను బంధించిన సిసలైన జగజ్జేత జాతిపిత గాంధీజీ. విదేశీ వస్త్రాలను బహిష్కరించి స్వదేశీ వస్త్రాలను ధరించాలని సూచించిన అధినేత ఆయన. నేటితరం మాత్రం ఎక్కువగా విదేశీ మోజులోనే చిక్కుకుని స్వదేశ ఆదాయాన్ని విస్మరిస్తోంది. సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోతోంది. కానీ స్వదేశి వస్త్రాల ముందు విదేశివస్త్రాలను పరిశీలించుకుని మన సాంప్రదాయలను గౌరవిస్తూ నేతన్నలను ఆదుకునే సంస్కారాన్ని ఆపాదించుకోవలసిన అవసరాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలి. తెలుగు సినీ కథానాయకులు సైతం ప్రస్తుతం ఖద్దర్ వస్త్రాలకు ప్రాధాన్యమిస్తూ కొత్త ట్రెండ్ సృష్టిస్తున్న రోజులు నాటి గాంధీమార్గానికి ప్రతీకలుగా చెప్పవచ్చు.



వ్యసనం.. ప్రహసనం



చిన్నవారి నుంచి పెద్దవారివరకు వ్యసనం ప్రహసనంగా మారిపోతోంది. ఎన్నో కుటుంబాలను దిక్కులేకుండా చేస్తోంది. జిల్లాలను ఇటువంటి సంఘటనలే అధికంగా చోటుచేసుకుంటున్నాయి. అనుకోని ఇబ్బందులు తలెత్తడం, తీవ్ర ఒత్తిళ్లు దరిచేరడంతో చాలా మంది మద్యానికి బానిసలవుతున్నారు. దీనికారణంగా రహదారి ప్రమాదాలకు గురై చనిపోతున్నారు. ఈ ఏడాది ఇప్పటివరకు జిల్లాలో 649 రోడ్డుప్రమాదాలు జరగ్గా.. 318 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో అనేకమంది మద్యం మత్తులో ఉన్నవారని గుర్తించారు. గొలుసు దుకాణాలు రద్దు చేశామని సర్కారు చెబుతున్నా చాలాచోట్ల నడుస్తునే ఉన్నాయి. మద్యం దుకాణాలు నివాసాల మధ్య వద్దంటూ జిల్లావ్యాప్తంగా మహిళలు అనేక నిరసనలు, ఆందోళనలు చేపట్టారు. మద్యంతోపాటు గంజాయి, గుట్కాలు చాపకిందనీరులా జిల్లాను చుట్టేస్తున్నాయి. యువతను నిర్వీర్యం చేస్తున్నాయి. జిల్లాలో గంజాయి రవాణా జోరుగా సాగుతోంది. ఈ ఏడాది గంజాయి రవాణాలో ఏడు కేసులు నమోదయ్యాయి.

అన్ని ప్రశ్నలకు మద్యం సమాధానం చెప్పదని బాపూజి ప్రస్తావించిన అంశాన్ని గుర్తుచేసుకుని సరైన మార్గంలో నేటితరం నడుచుకుంటే సగం సమస్యలు తీరినట్లే..!

అవినీతి.. అపఖ్యాతి



సంపాదన ముఖ్యమే.. కానీ డబ్బు ఒక్కటే సంతోషాన్ని ఇవ్వలేదని గాంధీజీ చెప్పిన మాట. దీనికి దూరంగా నేటి పాలకులు, అధికారులు వ్యవహరిస్తూ అనేక చిక్కుల్లో చిక్కుకుంటున్నారు. అవినీతికి అలవాటు పడి అనిశాకు చిక్కి అపఖ్యాతి పాలవుతున్నారు. ఇటీవల కాలంలో తాడేపల్లిగూడెం సబ్‌రిజిస్ట్రార్, పాలకొల్లు పురపాలక ఉద్యోగి, కొంతేరు పంచాయతీ కార్యదర్శి లంచాలు తీసుకుంటూ అనిశాకు చిక్కారు. రాజకీయ నాయకుల్లోనూ కొందరు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. జాతిపిత చెప్పినట్లుగా విధినిర్వహణకు మించిన దేశసేవలేదనే విషయాన్ని గుర్తెరిగితే అవినీతి దారులు తొక్కనక్కర్లేదు.. అనవసరంగా అపఖ్యాతిని మూటగట్టుకుని కుటుంబాన్ని నిరాశ్రయులను చేయనవసరం లేదు.

వాడవాడలా వేడుకగా కృష్ణాష్టమి

హే కృష్ణా ముకుంద..!



గీతాసారంతో జీవిత సత్యాన్ని తెలిపిన లీలా మానస చోరుడు గోపికాకృష్ణుని జన్మదినాన్ని జిల్లావ్యాప్తంగా కనులపండువగా సోమవారం జరుపుకొన్నారు. పాఠశాల చిన్నారులు గోపికాకృష్ణుల వేషధారణల్లో అలరించారు. యువత ఉత్సాహంగా ఉట్టికొట్టారు.







ఏలూరులో సందడి



కలెక్టరేట్ ఆవరణలో గాంధీజీ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం



స్వాతంత్ర్య దిన వేడుకల వేదిక ప్రవేశద్వారం

వేడుకలకు సన్నద్ధం

పోలీసు పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దిన వేడుకలను జిల్లా కేంద్రమైన ఏలూరులో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వేడుకలను స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో మంగళవారం నిర్వహించనున్నారు. దీని కోసం మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభం అవుతాయి. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని కలెక్టర్ కె.భాస్కర్ వెల్లడించారు. పతాకావిష్కరణ అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. అనంతరం జిల్లా ప్రగతి గురించి మంత్రి ప్రసంగిస్తారు. తదుపరి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను అందజేస్తారు. అధికారులు, ఆహ్వానితులు ఉదయం 8.45 గంటలకల్లా పోలీసు పరేడ్ మైదానానికి చేరుకోవాలని కలెక్టర్ భాస్కర్ కోరారు.



పోలీసు పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దిన వేడుకల ఏర్పాట్లు

రిజర్వేషన్లకు అర్హతలే కొలమానం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాపులకు రాజకీయ రిజర్వేషన్లు వద్దని.. విద్యా, ఉపాధి రంగాల్లో మాత్రమే కావాలని కోరడం బీసీలను మరోసారి తప్పుదోవ పట్టించి వంచించడమేనని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల వర్తింపునకు సాంఘిక వెనుకబాటు అర్హతా? కాదా? అనే అంశాన్ని పక్కన పెట్టి బేరసారాల పద్ధతిని ప్రవేశపెట్టడాన్ని కుట్రపూరిత వైఖరిగానే అర్థం చేసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా సోమవారం సాయంత్రం ఏలూరు వచ్చిన ఆయన సంఘం జిల్లా అధ్యక్షుడు వర్ధనపూడి కాశీతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో రిజర్వేషన్లు అర్హతల ఆధారంగానే ఉంటాయని.. కోరుకునే అంశాల ఆధారంగా కాదన్నారు. గతంలో బీసీ-ఇ గ్రూపులో వెనకబడిన ముస్లింలను చేర్చి 4 శాతం రిజర్వేషన్లు కల్పించి అది విద్యా, ఉద్యోగ రంగాలకే పరిమితమని చెప్పారన్నారు. అయితే రాజకీయంగా అన్ని స్థానాల్లో ముస్లింలు పోటీపడ్డారని చెప్పారు. దీనిపై బీసీ సంఘాల ప్రతినిధులు హైకోర్టును ఆశ్రయించగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ అర్హత కలిగిన ప్రతి గ్రూపు పోటీ చేయడం చట్టబద్ధమేనని తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. అసలు సాంఘిక వెనకబాటుతనం అర్హతలేని కాపులు ఒకసారి బీసీ ముద్ర పొందిన తర్వాత వారి విజృంభణను ఎవరు ఆపగలరని ప్రశ్నించారు. కాపుల శక్తి సామర్థ్యాలను చూసే ప్రభుత్వం హామీల మీద హామీలు ఇస్తుందన్నారు. కాపులను బీసీల్లో చేర్చాలని చూస్తే ప్రతిఘటించి తీరుతామని చెప్పారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వర్ధనపు కాశీ మాట్లాడుతూ బీసీ ఫెడరేషన్, బ్యాంకుల ద్వారా భారీ ఎత్తున రుణాలు ఇస్తామని ప్రకటించినా మంజూరు విషయంలో అనేక ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. సమావేశంలో నందా యువసేన అధ్యక్షుడు తిలక్ సాయిరామ్, సంఘం తాడేపల్లిగూడెం అధ్యక్షుడు పెద్దిరెడ్ల రమేష్, రాష్ట్ర నాయకుడు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేశన శంకరరావు

ఉపాధిహామీ ఎస్‌ఆర్పీపై దాడి

పోలీస్‌స్టేషన్లో కేసు నమోదు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ఎస్‌ఆర్పీ (రాష్ట్ర రిసోర్సు పర్సన్)పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. ఏలూరు మండలంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి ఈ నెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు గ్రామస్థాయిలో సామాజిక తనిఖీలు నిర్వహించారు. 13వ తేదీ రాత్రి సుమారు 9.30 గంటల సమయంలో ఎస్‌ఆర్పీ ఏలూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నుంచి బయటికి వెళ్తుండగా గుర్తు తెలియని యువకులు ఇద్దరు ఆయనపై దాడి చేసి పరారయ్యారు. సమాచారం తెలుసుకున్న మెప్మా పీడీ ఎన్.ప్రకాశరావు ఆయనను ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి చికిత్స చేయించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఇలాంటి ఘటనలు ఇప్పటి వరకు ఎక్కడా చోటు చేసుకోలేదని.. ఇలా జరిగితే భవిష్యత్తులో తమకు భద్రత లేకుండా పోతుందని సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

గరగపర్రు ఎస్సీలకు అండగా ఉంటాం

అఖిల భారత ఎస్సీ హక్కుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు ఆనందరావు

గరగపర్రు (పాలకోడేరు), న్యూస్‌టుడే: రాష్ట్ర మంత్రుల బృందం ఇచ్చిన హామీలన్నింటినీ త్వరితగతిన అమలు చేసేవరకు గరగపర్రు ఎస్సీలకు అండగా ఉంటామని అఖిల భారత ఎస్సీ హక్కుల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు కందుల ఆనందరావు అన్నారు. గరగపర్రు ఎస్సీ కాలనీలో గల చర్చిలో సోమవారం సాయంత్రం స్థానికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రుల బృందం ఇచ్చిన హామీ ఇచ్చినా సాంఘిక బహిష్కరణకు గురైన ప్రతి కుటుంబానికి పరిహారం చెల్లించలేదని.. కొంతమందికే పరిహారం అందజేసి ఎస్సీల మధ్య ఘర్షణ వాతావరణం తీసుకొచ్చేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని ఆరోపించారు. ఆగస్టు నెలాఖరులోగా ప్రభుత్వమే గరగపర్రులో అంబేడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే తాము ఎస్సీలకు అండగా ఉద్యమం చేపడతామన్నారు. ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలు, హామీలు అమలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లిఖితపూర్వకంగా దళితుల సంతకాలతో లేఖ పంపుతామన్నారు. ఆ సందర్భంగా హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ నుంచి వచ్చిన అధ్యాపకురాలు, రచయిత జి.అరుణ మాట్లాడుతూ గరగపర్రు ఎస్సీలను సాంఘిక బహిష్కరణలో ఆధిపత్య కుల అహంకారం కన్పిస్తోందన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్ల తర్వాత కూడా ఎస్సీలు నివసించే కాలనీలు మురికివాడలుగానే దర్శనమిస్తున్నాయన్నారు. ఎస్సీలను క్రైస్తవులుగా విభజిస్తూ కులాధారంగా రావల్సిన పరిహారాన్ని ఇవ్వకపోవడం తగదన్నారు. మత స్వేచ్ఛగల దేశంలో మతాల ప్రాతిపదికన పరిహారం నిరాకరించడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సత్యకృష్ణ, జిల్లా అధ్యక్షుడు గుమ్మాపు చంద్రరావు, దళిత ఉద్యమ జేఏసీ నాయకురాలు బి.శ్వేత, కాపునాడు జిల్లా నాయకురాలు వి.కావ్యశ్రీ దేవి, గరగపర్రు దళితుల ఆందోళన సమితి కన్వీనర్ ఎరిచర్ల రాజేష్, ప్రధాన కార్యదర్శి చెరబండ రాజు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



గరగపర్రు ఎస్సీల నుంచి వినతిపత్రం స్వీకరిస్తున్న ఆనందరావు తదితరులు

ఉత్తమ పురస్కారాలకు 223 మంది ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఉత్తమ సేవా పురస్కారాలకు 223 మంది ఉద్యోగులు ఎంపికయ్యారు. ఏలూరు పోలీసు పరేడ్ మైదానంలో మంగళవారం ఉదయం నిర్వహించే స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఈ పురస్కారాలను అందజేయనున్నారు. డీఆర్‌డీఏ, ఐటీడీఏ, పోలీసు శాఖ (విజిలెన్స్), జడ్పీ, డ్వామా, గృహనిర్మాణ సంస్థ, బీసీ సంస్థ, విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఆంధ్రాబ్యాంకు, ఎన్‌ఐసీలో జిల్లా స్థాయి అధికారుల్లో ఒకరి చొప్పున ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు. కలెక్టరేట్‌లో ఒకరు, ఏలూరు, కొవ్వూరు, నరసాపురం ఆర్డీవో కార్యాలయాల్లో ఇద్దరేసి చొప్పున ఉద్యోగులు ఎంపికయ్యారు. పోలీసుశాఖలో అత్యధికంగా 55 మందిని ఎంపిక చేశారు. పురస్కారాలకు ఎంపికైన ఉద్యోగుల వివరాలను www.eenadu.net లో చూడవచ్చు.

ప్రయాణికుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. వరుసగా నాలుగు రోజులపాటు సెలవులు రావడంతో అనేకమంది పలు ప్రాంతాలకు వినోద, విహార, ఆధ్యాత్మిక యాత్రలకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో రైళ్లలో రద్దీ ఏర్పడి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గుర్తించిన ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను వేయడంతో పాటు ఏలూరు రైల్వేస్టేషన్ వద్ద ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటుచేసి బస్సుల వివరాలను ప్రయాణికులకు తెలియజేస్తున్నారు. హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు, నెల్లూరు, ఒంగోలు, తిరుపతి తదితర దూర ప్రాంతాలకు ఈ బస్సులు నడుస్తున్నాయి.



చెవిలో పూలు పెట్టుకుని నిరసన తెలుపుతున్న కాపు నాయకులు

కాపునాడు ఆధ్వర్యంలో నిరసన

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో కాపుల ఓట్ల కోసం కుటిల రాజకీయాలకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబును ఎవరూ నమ్మరని కాపునాడు నగర అధ్యక్షుడు జల్లా హరికృష్ణ అన్నారు. చంద్రబాబు కొందరు పాలి కాపులను నాయకులుగా, కార్యకర్తలుగా పెట్టుకుని కాపులకు ఏదో చేస్తామంటూ నమ్మబలికి ఉప ఎన్నికల్లో ఓట్లు పొందాలని చూస్తున్నారన్నారు. కాపునాడు ఆధ్వర్యంలో సోమవారం ఏలూరు అగ్నిమాపక కేంద్రం కూడలి వద్ద నాయకులు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ముద్రగడ పద్మనాభంతో సహా 13 జిల్లాల్లో ఉద్యమం చేస్తున్న కాపు నాయకులతో సమావేశం పెట్టాలన్నారు. కాపుల సమస్యలను వారి ద్వారా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కాపు ఐకాస నగర కన్వీనర్ మంచెం మైబాబు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు, కాపు నాయకులు తోట పద్మారావు, తూము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చావిడి పైకప్పు కూలి ఇద్దరు మహిళల మృతి

జొన్నవారిగూడెంలో విషాదం

జొన్నవారిగూడెం(జంగారెడ్డిగూడెం(గ్రామీణ)), న్యూస్‌టుడే: విశ్రాంతి కోసం గ్రామ చావిడి వద్ద కూర్చుండగా చావిడి పైకప్పు కూలి ఇద్దరు మహిళలు దుర్మరణం చెందారు. సోమవారం జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ పరిధిలోని జొన్నవారిగూడెం గ్రామంలో చావిడి పైకప్పు కూలి అందుగుల దుర్గమ్మ(65), చల్లభట్ల కుమారి (52) మృతి చెందారు. గ్రామస్థుల కథనం ప్రకారం... గత కొన్నేళ్లుగా చావిడి వద్ద సేద తీరటం గ్రామస్థులకు అలవాటు. ఈ క్రమంలోనే అందుగుల దుర్గమ్మ, చల్లభట్ల కుమారి మరి కొంత మంది చావిడిలో కూర్చున్నారు. ఒక్కసారిగా చావిడి పైకప్పు భాగంలోని దూలం జారి పడడంతో కూలిపోయింది. దీనిని గమనించిన అక్కడి వారు కొంత మంది పరుగులు తీశారు. అయితే దుర్గమ్మ, కుమారి వయస్సు మళ్లిన వారు కావడంతో అక్కడి నుంచి తప్పించుకోలేకపోయారు. దీంతో చావిడిలోనే ఉండిపోయిన వారిపై పైకప్పు దూలాలు, పెంకులు పడి అందులోనే ఇరుక్కుపోయారు. దీంతో వారిని కాపాడేందుకు గ్రామస్థులు పరుగున వచ్చి పెంకులు తొలగించి బయటకు తీశారు. అప్పటికే తీవ్రంగా గాయపడిన ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానిక ఆసుపత్రికి తరలించారు. తాడువాయి ప్రాథమిక చికిత్సా కేంద్రానికి వెళ్లే సరికి అప్పటికే దుర్గమ్మ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తీవ్రగాయాలతో ఉన్న కుమారిని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కుమారి పరిస్థితి మరింత విషమంగా ఉండడంతో ఏలూరు తరలించాలని వైద్యులు సూచించారు. తరలించే ప్రయత్నాలు చేస్తుండగానే కుమారి మృతిచెందింది. జరిగిన ప్రమాదంపై ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు.



దుర్గమ్మ (దాచిన చిత్రం)



కుమారి

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య


పేరాపు శంకరం

భీమడోలు, న్యూస్‌టుడే: మనస్థాపంతో ఓ వ్యక్తి సోమవారం తెల్లవారుజామున ఆత్మహత్య చేసుకున్న సంఘటన స్థానికంగా చోటుచేసుకుంది. ఎస్సై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం.. భీమడోలుకు చెందిన పేరాపు శంకరం(42) ఇటీవల ఎం.నాగులపల్లి పంచాయతీ పరిధి ద్వారకానగర్ ప్రాంతంలో ఇంటిని నిర్మించుకున్నారు. సదరు ఇంటి స్థలం బీ-ఫారంది కావటంతో, లోక్‌అథాలత్ ఉత్తర్వుల ప్రకారం ఇంటిని కొంతమేర తొలగించాలని ఆదేశించారు. దీంతో మనస్థాపానికి గురైన అతను బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో అద్దెకుంటున్న ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయాడు. మృతుడుకి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలిలా

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: 71వ స్వాతంత్ర్యదిన వేడుకల్లో జిల్లాలో వివిధ శాఖల ప్రగతి ప్రస్ఫుటించేలా శకటాలను ప్రదర్శించనున్నారు. 15వ తేదీ ఉదయం 8.30గంటల నుంచి స్వాతంత్ర్యదిన వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 8.45గంటలకు జిల్లా ఎస్పీ రవిప్రకాష్, ఉదయం 8.50 గంటలకు జిల్లా కలెక్టరు డాక్టర్ కాటంనేని భాస్కర్, ఉదయం 8.55 గంటలకు ఏలూరు రేంజ్ డీఐజీ పీవీయస్ రామకృష్ణలు పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌కు చేరుకుంటారు. ఉదయం 8.59 గంటలకు రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం అందుకుంటారు. ప్రసంగానంతరం శకటాల ప్రదర్శన ఉంటుంది.

ఎవరో ఈ వృద్ధుడు

తుని పట్టణం, న్యూస్‌టుడే : తుని పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఓ వృద్ధుడు రెండ్రోజులుగా అక్కడే ఉంటూ తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో అతన్ని తుని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అతనికి స్థానికులు, అక్కడే ఉండే ఆర్టీసీ సిబ్బంది ఆహారం అందించారు. ఆదివారం రాత్రంతా అక్కడే ఉన్న వృద్ధుడు సోమవారం ఉదయం ఒక్కసారిగా అస్వస్థతకు గురై కిందపడ్డాడు. విషయం తెలుసుకున్న సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ చెల్లారావు, స్థానిక వ్యాపారులు, సిబ్బంది అతనికి సపర్యలు చేసి ఆహారం అందించారు. తన పేరు సత్యనారాయణరాజు అని, తనది తణుకు వద్ద కండవల్లి గ్రామమని, తనకు ఓ కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని చెబుతున్నాడు.

పాలకొల్లు కొబ్బరి మార్కెట్




కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (వెయ్యింటికి రూ. లలో)
పాత కాయ పెద్దసైజు	8,200
పాత కాయ చిన్నసైజు	7,000
పాత కాయ రాశి (పెద్ద,చిన్నసైజు)	9,000
కొత్త కాయ పెద్దసైజు	7,500
కొత్త కాయ చిన్నసైజు	5,000
కొత్త కాయ రాశి (పెద్ద, చిన్నసైజు)	8,000
కురుడి	
గండేరా పెద్దసైజు	6,600
గటగట పెద్దసైజు	5,200

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(వెన్‌కాబ్) (కిలో 1 కి రూ.లలో)

బ్రాయిలర్ ఫారం ధర -74, రిటైల్ ధర -88, చికెన్ విత్ స్కిన్-123, చికెన్‌స్కిన్‌లెస్ - 145



చేపల ధరలు (భీమవరంలో)

(కిలో రూపాయల్లో)

శీలావతి	- రూ.110
బొచ్చె	- రూ.110
మోసు	- రూ.70
ఫంగస్	- రూ.65
కొర్రమేను	- రూ.400
పండుగప్ప	- రూ.450
పీతలు	- రూ.600
వెనామీ రొయ్యలు	
20 కౌంటు	- రూ.700
30 కౌంటు	- రూ.420
40 కౌంటు	- రూ.370
50 కౌంటు	- రూ.340
60 కౌంటు	- రూ.320
70 కౌంటు	- రూ.280
80 కౌంటు	- రూ.270
90 కౌంటు	- రూ.260
100 కౌంటు	- రూ.240

బంగారం, వెండి ధరలు



10 గ్రాములు	14-08-17	12-08-17
22 క్యారెట్ల బంగారం	రూ. 27,800	రూ. 27,880
24 క్యారెట్ల బంగారం	రూ. 29,730	రూ. 29,820
వెండి కిలో	రూ. 39,710	రూ. 38,720



వసతి.. రూ.500: అక్టోబరు 11, 15, 16, 25 నుంచి డిసెంబరు 6 వరకు ఖాళీలున్నాయి.

రూ.100: అక్టోబరు 11, 15, 16, 25 నుంచి డిసెంబరు 6 వరకు ఖాళీలున్నాయి.

రూ.50: ఖాళీలు లేవు.

శ్రీనివాసం(రూ.200): సెప్టెంబరు 14, 17, 18 నుంచి 20 వరకు, అక్టోబరు 4, 8 నుంచి డిసెంబరు 6 వరకు ఖాళీలున్నాయి.

దర్శనం..

రూ.300 (శీఘ్ర దర్శనం): ఆగస్టు 22, 23, 27 నుంచి సెప్టెంబరు 4 వరకు, 6 నుంచి 18 వరకు, 20 నుంచి 26 వరకు, 27 నుంచి నవంబరు 31 వరకు ఖాళీలున్నాయి.

సంప్రదించాల్సిన ఫోన్ నెంబరు ఏలూరు: 08812-232073

ప్రతి మంగళవారం సెలవు వెబ్‌సైట్: www.ttdsevaonline.com

పతాకాలను పంచి.. దేశభక్తిని పెంచి

ఏలూరు అగ్నిమాపక కేంద్రప్రాంతం, న్యూస్‌టుడే: మువ్వన్నెల జెండా విశిష్టత, దానికి ఉండే గౌరవాన్ని నేటి తరానికి తెలియజేయాలన్నదే ఆయన లక్ష్యం. దీని కోసం సరికొత్త పంథాను ఎంచుకున్నారు. వృత్తిరీత్యా దర్జీ కావటంతో తన పని ద్వారానే దేశభక్తిని చాటాలని నిర్ణయించుకున్నారు. ఈ దిశగా జాతీయ జెండాలను తన సొంతఖర్చుతో తయారు చేసి ఏటా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. 2009 నుంచి ఇప్పటి వరకూ ఏటా 500కు పైగా పతాకాలను తయారు చేసి ప్రభుత్వ పాఠశాలలకు, ప్రభుత్వ కార్యాలయాలకు, స్వచ్ఛంద సంస్థలకు పంపిణీ చేశారు. ఏలూరు మండలం సత్రంపాడులో నివాసముంటున్న షేక్ మాబూ సుభాని వృత్తిరీత్యా దర్జీ. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. తన దుకాణంలో కేవలం ఖద్దరు దుస్తులను మాత్రమే కుడతారు. కృష్ణా జిల్లా బాపులపాడు మండలం మల్లవల్లి గ్రామానికి చెందిన ఆయన 20 ఏళ్ల క్రితమే ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. చిన్నతనం నుంచే దేశభక్తి గీతాలను ఆలపిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ప్రదర్శనలిచ్చారు. 2009 నుంచి జాతీయ జెండాలను పంపిణీ చేయటం మొదలుపెట్టాడు. ప్రతి ఆగస్టు 15కు 10 రోజులు ముందు నుంచి జెండాలకు సంబంధించిన ముడి సరకును కొనుగోలు చేసి తన దుకాణంలో స్వయంగా కడుతుంటారు. ఈ క్రతువులో తామూ భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో కొందరు మహిళలు జెండాల తయారీలో ఆయనకు సహకరిస్తుంటారు. వీటికి కావాల్సిన వస్త్రం కొనుగోలుకు ఏటా రూ.10 వేల నుంచి 12 వేలు అవుతున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య గురించి నేటి తరానికి తెలియజేయాలనే సంకల్పం తో 'పింగళి చెక్కిన శిల్పం' పేరిట ఆయన జీవిత విశేషాలతో పాటు 10 దేశభక్తి గీలాలను పుస్తకంగా ముద్రించి పంపిణీ చేస్తున్నారు. ఈ పాటలనుపలు ప్రదర్శనల్లో ఆలపించి అందరి మన్ననలు అందుకుంటున్నారు.


జాతీయ జెండాలను తయారు చేస్తున్న మాబూ సుభాని

అలా మొదలైంది..

తొమ్మిదిళ్ల క్రితం ఆగస్టు 15న జాతీయ జెండా ఎగురవేద్దామని తలంచిన సుభాని పతాకాన్ని కొనుగోలు చేసేందుకు దుకాణానికి వెళ్లారు. అక్కడ చిన్న జెండా ఖరీదు రూ.100 అని చెప్పారు. పెద్ద జెండాలు ఇంకా ఎక్కువ ధర చెప్పారు. జాతీయ జెండా కోసం ఇంత మొత్తం వెచ్చించి కొనుగోలు చేయలేని వారి పరిస్థితి ఏమిటని ఆయన ఆలోచించారు. తానే జెండాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేయాలని అప్పుడే నిర్ణయించుకున్నారు. ఆ మరుసటి సంవత్సరం నుంచి జెండాల తయారీ మొదలు పెట్టారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జీవిత విశేషాలపై ప్రచారానికి సుభాని పూనుకోవడానికి మరో ఘటన కారణమైంది. గతంలో ఓ పాఠశాలలో జాతీయ గీతాలను పాడేందుకు సుభాని వెళ్లారు. అక్కడి విద్యార్థులను పింగళి వెంకయ్య గురించి అడగగా వారు చెప్పలేకపోయారు. జాతీయ పతాక రూపకర్త గురించి భావి భారత పౌరులకు తెలియకపోవటం చాలా బాధకరమైన విషయంగా భావించారు. దీంతో పింగళి వెంకయ్య గురించి భావితరాలకు తెలియజెప్పడం తన బాత్యగా భావించారు. 'పింగళి చెక్కిన శిల్పం' పేరుతో జాతీయ పతాకం విశిష్టతను వివరించేలా 10 పాటలను పుస్తకరూపంలో అచ్చు వేయించారు. ఈ పాటలను స్వయంగా స్వరపరిచి ఆలపించి సీడీల్లో పొందుపరిచి పాఠశాలలకు పంపిణీ చేశారు. ఈ విషయంలో కొందరి దాతల సహాయం కూడా తీసుకున్నారు. ఈ 10 పాటలను ఏలూరుకు చెందిన శివలంక గిరిజ రచించారు.



పింగళి చెక్కిన శిల్పం, దేశభక్తి గీతాల పుస్తకాలు

విశిష్టత తెలియజెప్పాలి..

నేటి తరానికి పింగళి వెంకయ్య జీవిత చరిత్రను తెలియచెప్పాలనే లక్ష్యంతోనే ఆయన పాటలను స్వరపరిచి సీడీల రూపంలో, పుస్తకాల రూపంలో పంపిణీ చేస్తున్నాను. తన శక్తి కొద్దీ జాతీయ జెండాలను తయారు చేసి ఉచితంగా పంచుతున్నాను. ఇప్పటికి కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలో 1000 పాఠశాలలకు జాతీయ జెండాలను ఉచితంగా పంపిణీ చేశా. పింగళి జీవిత చరిత్రకు సంబంధించి 1000 పుస్తకాలను పంపిణీ చేశా. వీటిని అధిక సంఖ్యలో ముద్రించి పాఠశాలల్లో పంచాలన్నదే నా లక్ష్యం.

- షేక్ మాబూ సుభానీ, సత్రంపాడు, ఏలూరు

ఆనందంగా ఉంది..

ఏటా జాతీయ జెండాలను తయారు చేయడంలో సహకరిస్తున్నాను. దేశభక్తిని పెంపొందించే క్రతువులో పాలుపంచుకోవటం ఎంతో ఆనందంగా ఉంది. పింగళి వెంకయ్య దేశభక్తి గేయాలను పాడటం సుభానీ నేర్పిస్తున్నారు. 10 రోజులుగా ఇక్కడకు వచ్చి జెండాలు కుడుతున్నా. ఈ విధంగా సేవ చేయటం సంతృప్తిగా ఉంది. దేశభక్తి గీతాలను ఆలపించి సీడీల రూపంలో ఉచితంగా పంపిణీ చేయాలని భావిస్తున్నా.

- లింగాల శ్రీదేవి, గృహిణి, ఏలూరు

ద్విచక్ర వాహనాల అపహరణ కేసులో ఇద్దరి అరెస్టు

-రూ.8లక్షల విలువ చేసే ॥ బైకుల స్వాధీనం

తాళ్లపూడి న్యూస్‌టుడే: యువత చెడువ్యసనాల బారిన పడి చోరీలకు పాల్పడుతున్నారని కొవ్వూరు సీఐ శరత్‌రాజ్ కుమార్ అన్నారు. రూ.8లక్షల విలువ చేసే 11 ద్విచక్రవాహనాలను చోరీ చేసిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తాళ్లపూడి పోలీసుస్టేషన్‌లో సీఐ శరత్‌రాజ్‌కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రక్కిలంక కూడలి వద్ద ఈనెల 13న సాయంత్రం ఎస్సై ఆశోక్‌కుమార్ వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో తాళ్లపూడికి చెందిన కర్రి సాయికుమార్, కొటా సతీష్‌లు ద్విచక్రవాహనంపై వస్తున్నారన్నారు. అనుమానం వచ్చి తనిఖీ చేయగా అది చోరీ చేసిన ద్విచక్రవాహనంగా గుర్తించారన్నారు. విచారణ చేపట్టగా పెరవలి, కొయ్యలగూడెం, కొవ్వూరు, గోపాలపురం, జంగారెడ్డిగూడెం తదితర ప్రాంతాలలో 11 ద్విచక్రవాహనాలను చోరీ చేశారని తెలిపారు. సొంతవాహనాలుగా ఇతరులకు తాకట్టు పెట్టి డబ్బులు తీసుకునేవారని తెలిపారు. వాహనాలన్నీ రికవరీ చేశామన్నారు. సంబంధిత పోలీసు స్టేషన్లకు సమాచారం ఇచ్చామన్నారు. అన్నీ కొత్తవాహనాలుగా గుర్తించామన్నారు. వీటి విలువ రూ.8లక్షల వరకు ఉంటుందని వివరించారు. కర్రిసాయికుమార్‌పై పాతకేసులు ఉన్నాయని తెలిపారు. ఈ ఇద్దరిని అరెస్టు చేసి కొవ్వూరు కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు. చోరీకి పాల్పడిన ఇద్దరిని గుర్తించి సమాచారం సేకరించడంలో చాకచక్యంగా వ్యవహరించిన కానిస్టేబుల్ వెంకటేశ్వర్లును అభినందించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రివార్డు వచ్చేలా కృషి చేస్తున్నట్లు సీఐ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆశోక్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ మోహనరావులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొవ్వూరు సీఐ

నూతన రైల్వేలైను ఏర్పాటుకు సర్వే

రైల్వే డివిజన్ బోర్డు సభ్యుడు శ్రీనివాసప్రసాద్

మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి మచిలీపట్నం పోర్టును కలుపుతూ తీరప్రాంత గ్రామాలను అనుసంధానం చేస్తూ పెడన మీదుగా నూతనంగా రైల్వేలైను ఏర్పాటుకు త్వరలో సర్వే పనులు ప్రారంభించేందుకు ఆ శాఖ అనుమతి ఇచ్చిందని రైల్వే డివిజనల్ బోర్డు సలహా సంఘ సభ్యుడు సీహెచ్‌వీపీ శ్రీనివాసప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం కేంద్ర మాజీ మంత్రి యూవీ కృష్ణంరాజు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల విజయవాడలో జరిగిన రైల్వే బోర్డు డివిజనల్ సలహాసంఘ సమావేశంలో చర్చకు వచ్చిన పలు విషయాలను ఆయన వెల్లడించారు. త్వరలో మొగల్తూరులో రైల్వే టికెట్ కౌంటరు నెలకొల్పనున్నట్లు తెలిపారు. కోటిపల్లి- నరసాపురం రైల్వే లైను పనులు చురుగ్గా జరిగేందుకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు. కృష్ణంరాజు గతం నుంచీ నరసాపురం-కోటిపల్లి రైల్వే లైను, నరసాపురం నుంచి మొగల్తూరు, మచిలీపట్నం తదితర తీర ప్రాంత గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతన రైల్వే లైను ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. రైల్వే స్టేషన్లలో మౌలిక వసతులు మెరుగుకు చర్యలు చేపట్టేందుకు తీర్మానించారని వివరించారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు దాసరి బాబి, రమేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రసీదు లేని రూ.20 లక్షల బంగారం స్వాధీనం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆంధ్రా బ్యాంకు వీధిలో సోమవారం రాత్రి అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.20 లక్షలు విలువజేసే ఎలాంటి రసీదులు లేని 680 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్సై కె.చంద్రశేఖర్ తెలిపారు. రాజమహేంద్రవరం నుంచి ఇక్కడికి వచ్చిన హితేష్, షేక్ అమీన్‌ల వద్ద వివిధ బంగారు ఆభరణాలు దొరికాయన్నారు. ఎలాంటి రసీదులు లేకుండా వాటిని స్థానికంగా విక్రయించేందుకు తిరుగుతున్నట్లు అనుమానిస్తున్నట్లు తెలిపారు. నిందితులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వివరించారు.

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

కరెంట్ అఫైర్స్

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9

వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0.$

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

మితిమీరితే అనర్థం!



ప్రమాదకర బ్లూవేల్ గేమ్

- ☛ చరవాణి, టీవీలకు బానిసలుగా మారుతున్న పిల్లలు
- ☛ తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే

బ్లూవేల్ సూసైడ్ గేమ్.. పేరులోనే ప్రమాదం దాగి ఉన్న ఈ మొబైల్ గేమ్ ఆడే యుక్త వయస్సు వారు ఆత్మహత్యలకు పాల్పడటం ప్రపంచవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఒక్క రష్యాలోనే 130 మంది యువకులు ఈ గేమ్ ఆడి ఆత్మహత్య చేసుకున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. మన దేశంలోని పశ్చిమబంగాలో ఓ పదిహేనేళ్ల బాలుడు తలకు ప్లాస్టిక్ కాగితం, మెడ చుట్టూ తువ్వాలు బిగించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మధ్యప్రదేశ్‌లో ఏడో తరగతి విద్యార్థి ఇదే గేమ్ ఆడి ఛాలెంజ్‌లో భాగంగా పాఠశాల భవనంపై నుంచి దూకి దుర్మరణం పాలయ్యాడు. మనదేశంలో ఇప్పటివరకు నలుగురు ఆత్మహత్యకు పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది.

అతి ఎప్పుడూ అనర్థము, ప్రమాదకరమే.. అంతర్జాలం అన్ని విషయాలను ఆవిష్కరించే సాధనం. దీనికి స్మార్ట్‌ఫోన్లు తోడవడంతో ప్రపంచ గమనమే మారిపోయింది. దేశాల మధ్య దూరం తగ్గిపోయింది. ఇది నాణెంలో ఒకవైపు మాత్రమే. మరోవైపు యువత, కౌమారదశలో ఉన్నవారు పెడతోవ పడుతున్నారు. ఇష్టం వచ్చిన విధంగా వినియోగిస్తున్న వీడియోగేమ్స్, చరవాణి, అంతర్జాలం కారణంగా పిల్లలు ప్రభావితం అవుతున్నారు. తప్పు మార్గంలో పయనించేలా చేసే ఇలాంటి వాటికి పిల్లలను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు నిపుణులు సూచిస్తున్నారు.

అరచేతిలోనే..

జిల్లాలో ఏడు నుంచి 30 సంవత్సరాలలోపు వయస్సు వారు సుమారు 16 లక్షల మంది ఉంటారు. జిల్లాలో దాదాపు 14 లక్షల మంది చరవాణి కనెక్షన్లు కలిగి ఉన్నట్లు అంచనా. వాటిలో సుమారు 11 లక్షలకుపైనే కెమేరా ఉన్న చరవాణిలున్నాయి. ఎక్కువ మెగాపిక్సెల్ ఉన్న స్మార్ట్‌ఫోన్లు అయితే దాదాపు 5 లక్షలు ఉంటాయని అంచనా. పెరిగిన సాంకేతికత, వేగవంతమైన నెట్ సౌకర్యంతో సమస్త సమాచారం చిటికెలో అందుబాటులోకి వస్తోంది. అశ్లీల వీడియోలు, ప్రమాదకర వీడియోగేమ్స్ సులభంగా చూసే అవకాశం ఉంటోంది.


గేమ్స్ ఆడుతున్న బాలుడు

అడ్డుకట్ట వేయాలి

ఉమ్మడి కుటుంబాలుంటే పెద్దల పర్యవేక్షణ పిల్లలపై ఉంటుంది. తల్లిదండ్రులు ఉద్యోగాలకు వెళ్లే కుటుంబాలకు అయితే ఇది మరీ అవసరం. పిల్లలు ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టే పెద్దవారు ఎప్పుడూ అండే. పిల్లలతో తల్లిదండ్రులు కొంత సమయం గడపాలి. వారితో స్నేహంగా ఉంటూ సైట్లు, బ్రౌజింగ్ విషయాలను అడుగుతూ ఉండాలి. ఇంట్లో ఇంటర్నెట్ ఉండటం మంచిదే కానీ పిల్లల వ్యక్తిగత గదుల్లో కాకుండా లివింగ్ రూంలో కంప్యూటర్‌ను అమర్చాలి. పిల్లలకు చెడు ప్రభావాన్ని కలగజేసే గేమ్స్, టీవీ కార్యక్రమాలను చూడనివ్వక పోవడం మంచిది. కనీసం వారాంతాల్లో పిల్లలతో ఎక్కువ సమయం గడిపి వారి మనస్సును తెలుసుకోవాలి. పిల్లల ఇష్టాయిష్టాలపై అప్పుడే ఒక అభిప్రాయానికి రాగలరు. పిల్లల చరవాణి వినియోగంపై ఓ కన్నేసి ఉంచాలి.

చెడు ప్రభావం..



మన సమాజంలో పిల్లలతో గడిపే తీరిక లేని వారే ఎక్కువమంది కనిపిస్తున్నారు. పిల్లల చేతికి చరవాణి, టీవీ రిమోట్ ఇచ్చేస్తే చాలు అనే ధోరణి వీరిలో కనిపిస్తోంది. ఇది ఎంత మాత్రం మంచిది కాదంటున్నారు నిపుణులు. టీవీలు, వీడియోగేమ్స్, చరవాణి గేమ్స్‌లో పగ, ద్వేషం పెంచేవి పిల్లల్లో బలంగా నాటుకుపోతున్నాయి. మితిమీరిన చరవాణి వినియోగం, వీడియో గేమ్స్, అంతర్జాలంలో వీడియోలు చూడటం, ఎక్కువ సమయం టీవీ చూస్తూ గడపడం ఇవన్నీ పిల్లల మానసిక ప్రవృత్తిపై విపరీత ప్రభావం చూపిస్తున్నాయి. వారు వాటికి బానిసలుగా మారుతున్నారు. చిన్న కుటుంబాల కారణంగా పెద్దవాళ్ల పర్యవేక్షణ లోపించడం, తల్లిదండ్రులు ఉద్యోగులు కావడం, ఇంట్లో ఎవరూ ఉండకపోవడం, చదువులకు వెళ్లి వచ్చిన తర్వాత విద్యార్థిపై వ్యక్తిగత పర్యవేక్షణ చేయకపోవడం వంటి కారణాలు కూడా పెడదోవ పట్టడానికి కారణాలుగా కనిపిస్తున్నాయి.

పర్యవేక్షణ ఉండాలి

మానవ జీవితం యాంత్రికమైపోయింది. మనిషి ఒత్తిడికి గురవుతూ అనేక రుగ్మతల పాలవుతున్నాడు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లోపించడంతో పిల్లలు మానసికోల్లాసం కోసం అంతర్జాలం, వీడియోగేమ్స్, టీవీ చూడటానికి అలవాటు పడుతున్నారు. అది కాస్తా ముదిరి వ్యసనంగా మారుతోంది. పిల్లలు చదువు, ఆటలపై దృష్టి పెట్టేలా తల్లిదండ్రులు చూసుకోవాలి. అతి స్వేచ్ఛను ఇవ్వడం మంచిది కాదు. పిల్లలపై తల్లిదండ్రులకు పర్యవేక్షణ కనపరచాలి. ఉన్మాదభరిత గేమ్స్, వీడియోలను పిల్లలు చూడకుండా జాగ్రత్త వహించాలి.

-డాక్టర్ మాదంశెట్టి కోటేశ్వరరావు, పిల్లల వైద్య నిపుణులు, నరసాపురం

రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల ఆందోళన


స్టేషన్ మేనేజర్ ఎదుట ఆందోళన చేస్తున్న ప్రయాణికులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం రైల్వే స్టేషన్ నుంచి సోమవారం సాయంత్రం హైదరాబాద్ వెళ్లే నరసాపూర్ ఎక్స్‌ప్రెస్(17255)లో జనరల్ బోగీలను తగ్గించడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. ఉన్న మూడు జనరల్ బోగీలలో ఒకదానిని రద్దుచేసి అదనంగా రెండు ఏసీ బోగీలను జతపరచడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సాధారణ ప్రయాణికులపై రైల్వే శాఖ పక్షపాతంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. వందల మంది ప్రయాణికులు స్టేషన్ మేనేజర్ సీహెచ్ దివాకర్‌ను నిలదీశారు. ఆయన కార్యాలయం ఎదుట ఆందోళన చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరించగా వారు విజయవాడ నుంచి ఒక జనరల్ బోగీని జత చేస్తామని హామీ ఇవ్వడంతో ప్రయాణికులు శాంతించారు. గడచిన శనివారం, ఆదివారం, సోమ వారాల్లో ఇదే తరహాలో జనరల్ బోగీలను తగ్గించి వాటి స్థానంలో రిజర్వేషన్ బోగీలు పెంచారని పలువురు ప్రయాణికులు విమర్శించారు.

దుర్గాలక్ష్మణేశ్వరునికి ప్రత్యేక పూజలు


దుర్గాలక్ష్మణేశ్వరస్వామికి పూజలు చేస్తున్న రేఖారాణి

లక్ష్మణేశ్వరం(తూర్పుతాళ్ళు), న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మణేశ్వరం దుర్గాలక్ష్మణేశ్వర స్వామిని సోమవారం పోలవరం పునరావాస సహాయ కార్యక్రమాల (ఆర్ అండ్ ఆర్) కమిషనర్ జి. రేఖారాణి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఛైర్మన్ చాగంటి కొండలరావు ఆమెను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి కండువా అందజేశారు. ఆమె స్వామివారికి ప్రత్యేక, విశేష పూజలు చేశారు. అర్చక స్వామి ప్రసాదశర్మ స్థల పురాణాన్ని వివరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యుడు బండారు రామకృష్ణ, ఆచంట ఆనంద్, చాగంటి మల్లిఖార్జునరావు, సిబ్బంది తంగెళ్ల వెంకటేశ్వరరావు, బళ్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడికి చంద్రబాబు పరామర్శ


ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వరప్రసాద్ ఆరోగ్యపరిస్థితిని తెలుసుకుంటున్న సీఎం చంద్రబాబు

పటమట (విజయవాడ), న్యూస్‌టుడే: ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి విజయవాడలోని ఆయుష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెదేపా రాష్ట్ర పార్టీ వ్యవహారాల క్రియాశీలక సభ్యుడు, పశ్చిమగోదావరి జిల్లా పెంటపాడు మండలం బి.కొండేపాడుకు చెందిన మేకా వీరవెంకట సత్యవరప్రసాద్‌ను సీఎం చంద్రబాబు సోమవారం పరామర్శించారు. వరప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఐసీయూలో నిపుణుల పర్యవేక్షణలో అత్యుత్తమ వైద్యం అందిస్తున్నట్లు వైద్యులు సీఎంకు వివరించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని పేర్కొన్నారు. వరప్రసాద్ కుటుంబ సభ్యులను సీఎం పరామర్శించి మాట్లాడారు. వైద్య పరంగా అన్ని విధాలా ఆదుకుంటానని చెప్పారు. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ సీహెచ్ రామానుజయ, వైద్యులు కోడూరు గోపాలకృష్ణ, వై.రమేష్‌బాబు, ఎల్‌వీఎస్ రాజశేఖర్, పీఎస్ఎస్ చౌదరి, కె.కిషోర్‌బాబు, కేఎల్‌వీ ప్రసాద్ ఉన్నారు.

మద్దిపాటి కుటుంబానికి తణుకు ఎమ్మెల్యే పరామర్శ


పరామర్శిస్తున్న తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ

సింధనూరు, న్యూస్‌టుడే: ఎవరైనా భౌతికంగా మన మధ్య లేకున్నా పది మంది బాగు కోసం చేసిన పుణ్య కార్యాలు మాత్రం చిరకాలం నిలిచిపోతాయని ఆంధ్రప్రదేశ్ పశ్చిమగోదావరి జిల్లా తణుకు నియోజకవర్గం శాసనసభ్యుడు ఆరిమిల్లి రాధాకృష్ణ కొనియాడారు. ఇటీవల గాంధీనగర్‌లో సింధనూరు కమ్మ సంఘం అధ్యక్షుడు మద్దిపాటి గంగాధరరావు మృతి చెందిన విషయం తెలిసిందే. కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో ఉన్న ఎమ్మెల్యే రాధాకృష్ణకు మద్దిపాటి మృతి సమాచారం తెలిసి సోమవారం క్యాంపునకు వచ్చారు. గంగాధరరావు కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. సింధనూరు, తణుకులో జనం మేలు కోరి గంగాధరరావు చేసిన సేవలను నెమరువేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరం కృషి చేద్దామన్నారు. తొలుత రంగాపూరు క్యాంపులోని కొందరు మిత్రులను కలిసిన ఆయన పలువురి ఇళ్లలో జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని గోవులకు పూజ చేశారు.

పోలీసు అధికారులకు పురస్కారాలు

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాకు చెందిన పలువురు పోలీసు అధికారులు 2015 సంవత్సరానికి సంబంధించి సేవా పురస్కారాలకు ఎంపికయ్యారు. మంగళవారం తిరుపతిలో నిర్వహించే స్వాతంత్ర్య దిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గవర్నర్ నరసింహన్‌లు ఈ పురస్కారాలను ప్రదానం చేస్తారు. అప్పట్లో ఏలూరు రేంజి డీఐజీగా పనిచేసిన హరికుమార్‌ను ప్రెసిడెంట్ పోలీసు పతకానికి ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన విజయవాడ నగర ఉప కమిషనర్‌గా పనిచేస్తున్నారు. పెనుమంట్ర ఏఎస్సై పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన బీపీవీవీ కుమార్, చాగల్లు ఏఎస్సైగా పనిచేస్తున్న ఎం.ధనరాజు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బి. వేణుగోపాలరావులు ఇండియన్ పోలీసు పతకాలకు ఎంపికయ్యారు.

☛ జిల్లా ఎస్పీ కార్యాలయం ఇ-కాప్స్ ఐటీ కోర్ విభాగంలో ఏఎస్ఐగా పనిచేస్తున్న ఎం.పద్మావతి రాష్ట్రపతి పోలీసు పతకానికి ఎంపికయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పురస్కారాలకు ఎంపికైన పోలీసు అధికారులను, సిబ్బందిని పోలీసులు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కె.నాగరాజు అభినందించారు.

కమనీయం.. స్వరనీరాజనం..

☛ 70 దేశభక్తి గీతాలాలపించిన 70మంది విద్యార్థులు

పెరవలి, న్యూస్‌టుడే: స్వాతంత్ర్యం వచ్చి 70సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భగా పెరవలిలో కల్యాణి థియేటర్‌లో స్వరనీరాజనం పేరుతో 70 మంది విద్యార్థులతో 70 దేశభక్తి గీతాలు ఆలపించడం అభినందనీయమని తెలుగుబుక్స్ ఆఫ్ రికార్డు పరిశీలకులు డాక్టర్ హెచ్.ఆర్.డి.సాయిశ్రీ పేర్కొన్నారు. విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి చేపట్టిన ఈ కార్యక్రమం తెలుగు బుక్స్ ఆఫ్ రికార్డులో ఎక్కనున్నట్లు ఆయన సభాముఖంగా సోమవారం వెల్లడించారు. పెరవలి గ్రామానికి చెందిన వశిష్టా ఇంగ్లీషు మీడియం స్కూల్ కరస్పాండెంటు ఓలేటి నారాయణకుమార్, కానూరు అగ్రహారం ప్రాథమికోన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయులు సి.హెచ్.వి.ఎస్.నాగభూషణం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెదేపా రాష్ట్రమహిళా కార్యదర్శి వావిలాల సరళాదేవి మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడంలో దోహదపడతాయని చెప్పారు. ముందుగా మండల తెదేపా నాయకులు సలాది కృష్ణమూర్తి, జిల్లానాయకులు బొడ్డు రామాంజనేయులు, స్థానిక నాయకులు సలాది శ్రీహరి జాతీయజెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ గీతాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయని మండల ఉపాధ్యక్షుడు శిరిగినీడి శేషగిరిరావు పేర్కొన్నారు. ఎంపీడీవో ఎస్టీవీ రాజేశ్వరరావు, సర్వోదయా విద్యానికేతన్ కరస్పాండెంట్ సైపురెడ్డి గంగాధరరావు, నిర్మల పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డేవిడ్‌బాబు, వెంకట కృష్ణారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


దేశభక్తి గీతాలు ఆలపిస్తున్న విద్యార్థులు